# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
ఆదివారం
01-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 268
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

భాద్రపద మాసం, ఆదివారం, తిథి : విదియ ఉ.09.42 వరకు, నక్షత్రం: అశ్విని, సా:07.27 వరకు, వర్జ్యం: ఉ.04.38-06.10 వరకు, దుర్ముహూర్తం: సా.04.26-05.14 వరకు, రాహుకాలం: సా.04.32-06.01 వరకు




## వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయండి

100 ప్రాంతాలను గుర్తించి.. నెల రోజుల్లో అభివృద్ధి చేయండి 2

కేంద్రం తీసుకొచ్చిన ఆకాంక్ష జిల్లాల విషయంలోనూ ఇదే విధానాన్ని అమలు చేయాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు పలు సూచనలు

శనివారం నుంచి ఏడు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు: ప్రధాని

## నేడు తెలంగాణకు ప్రధాని మోడీ

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ కుటుంబ పార్టీలే : ప్రధాని మోడీ ట్వీట్ 2

## 3 నెలల్లో 4 విజయాలు..



మోడీ భాయ్‌తోనే సాధ్యం

'ఇస్రో'కు పునరుజ్జీవం పోసిన ప్రధాని

ప్రధాని మోడీపై అమిత్ షా ప్రశంసలు 2



# లోకేశ్‌కు నోటీసులు

ఢిల్లీలో ఏపీ సీఐడీ బృందం

ఈ నెల 4న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని 41ఏ కింద నోటీసు జారీ

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఏ14గా ఉన్న లోకేశ్

నోటీసుల్లో 10 అంశాలను పేర్కొన్న సీఐడీ



**న్యూఢిల్లీ/అమరావతి, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ స్కాం కేసులో ఏ14గా ఉన్న నారా లోకేష్‌కు ఏపీ సీఐడీ అధికారులు 41ఏ కింద నోటీసులు ఇచ్చారు. అక్టోబర్ 4న ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని నోటీసులో సీఐడీ పేర్కొంది. ఢిల్లీలోని గల్లా జయదేవ్ నివాసంలో ఉన్న లోకేశ్‌ను కలిసి సీఐడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. నోటీసులు తీసుకుని విచారణలో అధికారులకు సహకరించాలని లోకేష్‌ను ఏపీ హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. నోటీసులు ఇచ్చిన అధికారుల బృందంలో మధుసూదన్‌రావు, బై జోహన్ సైదా, జగత్ సింగ్ ఉన్నారు. తనకు ముందుగానే వాట్సాప్‌లో నోటీసులు అందాయని లోకేష్ చెప్పగా, అయితే తాము ప్రత్యక్షంగా ఇచ్చేందుకు వచ్చామని సీఐడీ అధికారులు తెలిపారు. 41ఏ నోటీస్ ఫార్మాట్‌పై లోకేష్ అభ్యంతరం వ్యక్తం చేయగా, అది రెగ్యులర్‌గా ఇచ్చే ..మిగతా 2లో



## నోటీసులు ధైర్యంగా తీసుకున్నా..

జగన్ మాదిరిగా వాయిదాలు కోరను..

సీఐడీ నోటీసుపై స్పందించిన లోకేశ్

**న్యూఢిల్లీ/అమరావతి, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):** ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో సీఐడీ ఇచ్చిన నోటీసుపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. 'మోత మోగిద్దాం' కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ మాదిరిగా వాయిదాలు కోరనని సీఐడీ విచారణను ధైర్యంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. 'ప్రభుత్వంపై చేస్తున్న పోరాటం శాంతియుతంగా ఉండాలని చంద్రబాబు చెప్పారు. ఇందులో భాగంగానే సైకో జగన్‌కు వినిపించేలా మోత మోగించాం. పార్టీ శ్రేణులతో పాటు ప్రజలంతా ..మిగతా 2లో



2

## ఉగ్రవాదంపై ఉదాసీన వైఖరా

నిజ్జర్ హత్యపై కచ్చితమైన ఆధారాలేవి..

కెనడా భారత విదేశాంగ మంత్రి జైశంకర్ చురకలు



## అవినీతి బాబు కోసం కంచాల మోతనా?

సూటిగా ప్రశ్నించిన విజయసాయిరెడ్డి

విజిల్లు ఊదడం.. హారన్లు మోగించడం.. ఇవన్నీ ఎవరి కోసం?

రాష్ట్ర ప్రజల కోసమా? లేక దేశం కోసమా?

జన్మభూమి కమిటీలు మొదలు రాజధాని కుంభకోణాలు..

ప్రతి విషయంలో కూడా 5 ఏళ్ల పాటు అడ్డంగా మేత

అలా తినేసిన బకాసురలంతా కూడా కంచాలు మోగిస్తారా?

వివరాలు.. 4లో

## రాష్ట్రంలో వైసీపీది గతి తప్పిన పాలన

వైసీపీ ప్రభుత్వం బాబు పిక్క మీద వెంట్రుక పీకలేరు

ప్రజల దృష్టిని మళ్లించడానికి అక్రమ కేసులు

స్కిల్ డెవలప్మెంట్‌లో రూపాయి అవినీతి జరగలేదు

బాబు యాత్రలు లోకేష్ యువగళం చెమటలు పట్టిస్తున్నాయి

నేడు పవన్ కళ్యాణ్ వారాహి యాత్రకు టిడిపి మద్దతు

వైసీపీ నియంతృత్వ పాలనకు చమర గీతం పాడండి

భావితరాల భవిష్యత్తు మీ చేతుల్లో వుంది

ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి భాగస్వాములు కండి

నందమూరి బాలకృష్ణ సంచలనత వ్యాఖ్యలు

**నంద్యాల సెప్టెంబర్ 30 (మనం ప్రతినిధి):** రాష్ట్రంలో వైసీపీ గతి తప్పిన పాలన అందిస్తుందని అక్రమ కేసులను మాజీ ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు పిక్క మీద వెంట్రుక పీకలేరనీ సినీనటుడు హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సంచనల వ్యాఖ్యలు చేశారు స్కిల్ డెవలప్మెంట్‌లో ఒక్కరూపాయి అవినీతి జరగకపోయినా అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు నంద్యాల ఆర్కే పంక్షన్ హాల్‌లో టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు సమావేశం అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్‌లో ఒక్కరూపాయి అవినీతి ..మిగతా 2లో



## గమ్యం దిశగా.. ఆదిత్య ఎల్ 1

భూమి, సూర్యుడికి మధ్య లాంగ్రేజ్ పాయింట్ దిశగా పయనం 2

భూ గురుత్వాకర్షణ పరిధిని దాటేసిన ఆదిత్య ఎల్1 ఇస్రో

### మంచిమాట

నీవు బ్రతికుండేది కేవలం
ఈ రోజు మాత్రమే అన్నట్లు..
నీ కర్తవ్యాన్ని నిర్వహించు
ఫలితాన్ని మాత్రం
భగవంతునికి వదిలివేయి
అప్పుడు ప్రపంచంలోని
ఏ బాధా మీ దరి చేరదు !!

శుభోదయం



## తిరుమలలో భక్తుల జన సంద్రం

ఐదు కిలోమీటర్ల వరకు విస్తరించిన క్యూ లైన్లు

తిరుపతి, తిరుమలలో వాహనాలతో నిండిన అన్ని పార్కింగ్ ప్రాంతాలు

తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వరకు క్యూలో తమిళనాడు బస్సులు

పెరటాసి నెల, వరుస సెలవులు

సర్వదర్శనం భక్తులకు 48 గంటలు

భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ మెరుగైన సేవలు

వివరాలు.. 3లో

# పోరు.. హోరు..

చంద్రబాబుకు సంఘీభావం మద్దతు మోత మోగిద్దాం పేరుతో టీడీపీ నిరసన

చంద్రబాబు అరెస్ట్‌పై టిడిపి పోరుబాట

అక్టోబర్2న భువనేశ్వరి నిరాహారదీక్ష

టిడిపి అధ్యక్షుడు అచ్చన్నాయుడు వెల్లడి

బాబును అరెస్ట్ చేసిన ప్రాంతంలోనే టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం



వివరాలు.. 2లో



## నేటి నుంచి పవన్ వారాహి యాత్ర

అవనిగడ్డలో ప్రారంభం కానున్న వారాహి

ఐదురోజులపాటు కొనసాగింపు

రాజధాని లేకుండా చేసిన వ్యక్తి.. వద్దే వద్దు..

ఏపీకి జగన్ అవసరం లేదు : నాదెండ్ల మనోహర్



వివరాలు.. 7లో



## మోత మోగిద్దాం సక్సెస్

బ్రాహ్మణి ఢమరుకం మోతతో నిరసన..

లోకేశ్, రామ్మోహన్ నాయుడు, రఘురామ గంటకొట్టి..

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా వినూత్న పోరాటం

టీడీపీ ఆధ్వర్యంలో మోత మోగిద్దాం కార్యక్రమం

పళ్లాలు, డప్పులు, ఈలలు, హారన్ శబ్దాలతో నిరసన

వివరాలు.. 7లో

## వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయండి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 : వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ప్రధాని నరేంద్ర మోడీ కీలక సూచన చేశారు. తాము విధులు నిర్వర్తిస్తున్న ప్రాంతాల్లోనే అత్యంత వెనుకబడిన 100 ప్రాంతాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేయాలని కోరారు. దీనికోసం ఔత్సాహికులైన అధికారులను గుర్తించాలని ఉన్నతాధికారులకు ఆయన పిలుపునిచ్చారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా కేంద్రప్రభుత్వం తీసుకొచ్చి 'ఆకాంక్ష జిల్లాల' కార్యక్రమం అమలుపై 'సంకల్ప్ సప్తాహ్' పేరిట దిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. శనివారం నుంచి ఏడు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వెనుకబడిన 100 ప్రాంతాలను గుర్తించాలని కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల కార్యదర్శులు, రాష్ట్ర ఉన్నత అధికారులకు సూచించారు. ఆయా ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం కేవలం నీతి ఆయోగ్ కార్యక్రమంగా మిగిలిపోకూడదని, ఆ 100 ప్రాంతాలు కచ్చితంగా జాతీయ సగటు అభివృద్ధి సూచీ అధిగమించాలని నొక్కి చెప్పారు. నెల వ్యవధిలో 100 వెనుకబడిన గ్రామాలను లేదా ప్రాంతాలను అభివృద్ధి చేసినట్లయితే, భవిష్యత్లో ఆ సంఖ్యను 1000కి పెంచడం పెద్ద కష్టమైన పనేం కాదని ప్రధాని అన్నారు. వెనకబడిన జిల్లాల్లో పోస్టింగ్ అంటే అధికారులు దానిని పనిష్మెంట్గా భావించే వారని, అలాంటి స్థితి నుంచి సరికొత్త విధానాల ద్వారా వెనకబడిన ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఎలా అభివృద్ధి చేస్తోందో మోడీ వివరించారు. యువ అధికారులు ఉద్యోగంలో చేరిన తొలినాళ్లలో వెనకబడిన ప్రాంతాల్లో సేవలందించాల్సిందిగా ప్రభుత్వం కోరిందని, నూతనోత్సాహంతో వాళ్లు పని చేయడమే ఈ మార్పునకు దారి తీసిందని ఆయన అన్నారు. ఆశించిన స్థాయిలో పని చేసిన ఉద్యోగులకు తర్వాతి కాలంలో మంచి అసైన్మెంట్లు లభించాయని మోడీ గుర్తు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన ఆకాంక్ష జిల్లాల విషయంలోనూ ఇదే విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు కూడా దీనిని కచ్చితంగా పాటించాలన్నారు. ఎవరైతే బ్లాక్ లెవల్లో ఆశించిన విధంగా ఫలితాలు తీసుకొస్తారో వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మోడీ అన్నారు. స్వతంత్ర భారత్లోని ఉత్తమమైన పది పథకాల్లో 'ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం' ఒకటిగా ఉంటుందని ప్రధాని అభివర్ణించారు.

## 3 నెలల్లో 4 విజయాలు..

అహ్మదాబాద్, సెప్టెంబర్ 30 : ప్రధాని నరేంద్రమోడీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా పొగడ్తల వర్షం కురిపించారు. కేవలం 3 నెలల వ్యవధిలో పార్లమెంట్ నూతన భవనం, చం ద్రయాన్-3, జీ20 సదస్సు, మహిళా రిజర్వేషన్ బిల్లు నాలు గు విజయాలు నమోదు చేశారని కొనియాడారు. ఇంకెవరికైనా అయితే 50 ఏళ్లు పట్టేదని అమిత్ షా అన్నారు. అహ్మదాబాద్లో శనివారం నిర్వహించిన సభలో ఈ మేరకు ఆయన మాట్లాడా రు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు (ఇస్రో) ప్రధాని మోడీ పునరుజ్జీవం పోశారని, శాస్త్రవేత్తల్లో స్ఫూర్తి నింపారని అమిత్షా అన్నారు. జీ20 సదస్సు ద్వారా అభివృద్ధి చెందిన, అభివద్ధి చెందుతున్న దేశాల వైపు భారత్ ఉంటుందన్న సందే శాన్ని పంపారని చెప్పారు. కొత్త పార్లమెంట్ భవనంలో అడు గుపెట్టడమే కాకుండా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు ఆమోదం తెలిపి చరిత్ర లిఖించారన్నారు. ఇవన్నీ కేవలం 3నెలల వ్యవధిలో పూర్తి చేశారని, ఇంకెవరికై నా ఇందులో ఒక్క పని పూర్తి చేయాలన్నా 50 ఏళ్లు పడుతుం దన్నారు. ఏళ్లుగా మరుగున పడిపోయిన మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని మోడీనే తెరపైకి తెచ్చారు. వినాయక చవితి రోజు కొత్త పార్లమెంట్ భవనంలో ఈ బిల్లుకు ఆమోదం తెలి పారు. అసాధ్యం అనుకున్న దాన్ని సుసాధ్యం చేసి చూపారు. అంతరిక్ష పరిశోధనలో భారత్ను అగ్రస్థానంలో నిలిపేలా ఇస్రోకు పునరుజ్జీవం పోయడంతో పాటు సైంటిస్టుల్లో మోడీ స్ఫూర్తి నింపారు. చంద్రయాన్-3 ద్వారా ప్రపంచమంతా మనవైపు చూసేలా చేశారు. జీ20 సదస్సులను అనేక దేశాలు నిర్వహించాయి. కానీ, కేవలం భారత్ నిర్వహించిన సమావే శంలో మాత్రమే ప్రపంచ నేతలంతా ఏకతాటిపైకి వచ్చారు. అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ సవాళ్ల నడుమ రష్యా, చైనా, అమెరికా వంటి దేశాలను ఒకేతాటిపైకి తెచ్చి ఢిల్లీ డిక్లరే షన్ను ఆమోదించారు. జీ20లో ఆఫ్రికా యూనియన్ సభ్య త్వానికి మోడీ కృషి చేశారని అమిత్ షా పునరుద్ఘాటించారు.

## చంద్రబాబుపై చాలా కేసులున్నాయి

- జనసేన-టీడీపీ కలిసొచ్చిన నష్టం లేదు
- విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



విజయవాడ, సెప్టెంబర్ 30 (మనం న్యూస్): టీడీపీ అధినేత నారా చంద్ర బాబు నాయుడిపై చాలా కేసులున్నాయని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇప్పటి వరకు చంద్రబాబు స్టేలు తెచ్చు కొని నెట్టుకొచ్చారు.. ఇప్పుడు స్కిల్ డెవల ప్మెంట్ స్కామ్ కేసులో తప్పించుకోలేక పోయారు అని ఆయన విమర్శించారు. తప్పు చేసినప్పుడు చట్టాల నుంచి తప్పిం చుకోలేరు.. ధర్నాలు, ఆందోళనలతో కేసుల నుంచి తప్పించుకునే ప్రసక్తి లేదు.. అసెంబ్లీలో అనవసరంగా అల్లరి చేశారు.. చంద్రబాబు కేసులపై చర్చించేందుకు ఎందుకు వెనుకడుగు వేశారని బొత్స సత్యనారాయణ తెలిపారు. ఇక, జనసేన- టీడీపీ జాయింట్ యాక్ష న్ కమిటీ ఇది వరుకు లేదనా.. ఎప్పుడూ వారిద్దరూ కలిసే ఉన్నారు అని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇద్దరూ కలిసినా మాకేమీ నష్టం లేదు.. వారాహిలో ఇప్పుడు ఇద్దరూ కలిసి తిరుగుతారు.. కలిసే మాట్లాడుతారు అని ఆయన తెలిపారు. ఇక, పార్టీనే కాదు, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన అవసరం వైసీపీ కార్యకర్తలపై ఉందని మంత్రి బొత్స అన్నారు. దొంగతనం చేసి, దొరికిపోయి జైల్లో పెడితే.. ప్రజల్లో సానుభూతి వస్తుందా అని అడిగారు. తప్పు చేస్తే శిక్ష అనుభవించాల్సిందే.. అందులో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. రాష్ట్రంలో సుమారు 11వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసిన ఘనత సీఎం జగన్ ప్రభుత్వానిదే అని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగు లకు సీపీఎస్ కంటే మెరుగైన స్కీమ్ జీపీఎస్ తీసుకొచ్చాం.. ఎలాంటి అవినీతి లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా సంక్షేమ నిధి అందిస్తోన్న ఏకైక రాష్ట్రం ఏపీనే అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఇందులో ఏమైనా సమస్యలు ఉంటే ఆయా అంశలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి తెలిపారు.

# రాష్ట్రంలో వైసీపీది గతి తప్పిన పాలన

(మొదటిపేజీ తరువాయి)

జరగకపోయినా కక్ష పూరితంగా అక్రమాకేసులు బానాయించారని అన్నారు వైసీపీ ప్రభుత్వం ఎన్నికేసులు పెట్టినా బయపడ మని మా బావ పిక్కలోని వెంట్రుక పీకలేరని సంచనల వ్యాఖ్యలు చేశారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు గతి తప్పిన పాలన అందిస్తుందని అన్నారు జగన్ రెడ్డి దోపిడీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఇసుక మద్యం దోపిడితో పాటు అన్ని రకాలుగా బాదుడే బాదుడు అన్నారు చంద్రబాబు లోకేష్ చేపట్టిన యాత్రలకు ప్రజలు బ్రహ్మరథం పట్టడమ్ వల్ల వైసీపీ ప్రభుత్వానికి కంటిమీద కునుకులేకుండా పోయిందని అన్నారు అన్ని సర్వేల్లో వైసీపీ ఇంటికి పోతుందని టిడిపి గద్దె ఎక్కుతుంది అని వచ్చిన సర్వేలకి మతిపోయి ప్రజల దృష్టి మళ్లించడానికి అక్రమకేసులు బానాయిస్తున్నరని పేర్కొన్నారు ప్రజల్లో విప్లవం రావాలి మన భవిషత్తు కాపాడుకోవడానికి అందరూ బయటకు వచ్చి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు టిడిపి పార్టీ ని ఏర్పాటు చేసి తెలుగు ప్రజల గౌరవాన్ని నిలబెట్టిన విషయాన్ని గుర్తుచేశారు తెలుగువారిలో ఆత్మవిశ్వాసాన్ని కల్పించిన నాయకుడని అన్నారు ఆయన హయాంలో ఎన్నో ప్రాజెక్టులు పథకాలు రైతులకు ప్రజలకు లబ్ది చేకూర్చయని అన్నారు రాయలసీమలో రైతులు పడుతున్న కష్టాలను గుర్తించి ఈ ప్రాంతంలో తెలుగుగంగ ప్రాజెక్ట్ తీసుకొచ్చిన మహనీయుడు అన్నారు ఈ ప్రభుత్వంలో పోలవరం ఊసెలేదన్నారు మంత్రి అమర్నాథ్ అమరావతి రైతులను చులకన చేస్తూ పైడ్ ఆర్టిస్టులు అని అనడం ఆయనకే చెల్లుబాటు అయిందని అన్నారు అసెంబ్లీలో అమరావతి గ్రాఫిక్స్ అన్నారు మీరు చేసిన వాటి ఎంఓయూలు చూపెట్టరు పెట్టుబడుల వివరాలు చెప్పని పరిస్తితి అన్నారు రాష్ట్రంలో వున్న కంపెనీలు ఇతర రాష్ట్రాలకు వెళ్లడంతో యువతకు ఉపాధి కరువై ఇతర దేశాలకు వెళ్లిపోతున్నారు అన్నారు బాబు హయాంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్లో ఎందరో శిక్షణ పొంది దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు ఉద్యోగాలు పొందిన వారు దేశ విదేశాల్లో బాబుకు మద్దతు తెలుపుతున్నారు అన్నారు నీతిగా వున్న నాయకులు దేవుడికి కూడా భయపడరు కేసులు జైళ్లకు భయపడరు అని పేర్కొన్నారు ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు పాత్రికేయులపై దాడులు పోలీసులకు టిఏడిఎ కట్ చేశారని వీక్లీ ఆఫ్లు లేవని ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు అలవెన్సులు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు పోలీసులకు సమస్యలు ఎన్ని వున్నా బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు ఉద్యోగుల సమస్యలు ఎన్ని చెప్పినా తక్కువే అన్నారు ఉద్యోగులు ప్రజలు రోడ్లపై రావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు క్యాబినెట్లో ఆమోదం పొందిన స్కిల్ డెవలప్మెంట్లో అవినీతి జరిగిందని చెప్పడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు తెలుగుదేశం జన సేన పార్టీకి సంపూర్ణ



మద్దతు ఇస్తుందని అన్నారు మచిలీపట్నంలో జన సేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టే వారాహి యాత్రకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు మద్దతు పలుకుతారు అన్నారు దసరా పండుగకు టిడిపి భవిషత్తు ప్రణాళిక ప్రకటిస్తామని అన్నారు టిడిపి జన సేన యాక్షన్ కమిటీ వేయాలని నిర్ణయించామని అన్నారు రెండు పార్టీల నుంచి కమిటీ వేసి పోరాటాలు చేస్తామని అన్నారు ఈ సమావేశంలో అచ్చం నాయుడు పయ్యావుల కేశవ్ వంగల పూడి అనిత మాజీ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మా నంద రెడ్డి గౌరు చరిత ఏవి సుబ్బారెడ్డి వేదుర్ల రామచంద్ర రావు ఎన్ ఎం డి ఫిరోజ్ న్యాయవాది తులసిరెడ్డి మల్లెల రాజశేఖర గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పోరు.. హోరు

నంద్యాల, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):టీడీపీ అధినేత చంద్ర బాబు అరెస్టును నిరసిస్తూ అక్టోబర్ 2న నారా భువనేశ్వరి నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్ట్ చేసి న ప్రాంతంలోనే టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం జరి గింది. సమావేశం అనంతరం భవిష్యత్తు కార్యాచరణను అచ్చెన్న ప్రక టించారు. ఆ రోజు నారా భువనేశ్వరి నిరాహారదీక్ష చేస్తారని ప్రకటిం చారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ అక్టోబర్ 2 రాత్రి 7 గంటల నుంచి 7.05 వరకు ప్రతి ఇంట్లో లైట్లన్నీ ఆపేసి ప్రజలు నిరసన తెలపాలని కోరారు. లైట్లు ఆపి వరండాలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేయాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ అక్రమ కేసులో చంద్రబాబును జగన్ సర్కారు అరెస్ట్ చేయించిప నేపథ్యంలో ప్రజా ఉద్యామలపై టిడిపి దృష్టి సారించింది. పోరును మరింత ఉధృతం చేయాలని నిర్ణయించింది. ఈ అంశంపై నారా లోకేష్ దేశ రాజధాని ఢిల్లీలో ఉండి న్యాయపోరాటం చేస్తుండగా.. అప్పటి నుంచి చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి, నందమూరి బాలకృష్ణ టీడీపీ క్యాడర్కు ధైర్యం చెప్తూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ క్యాడర్ను ఉత్తేజపరిచేలా వాళ్లు కీలక నిర్ణయా లు తీసుకుంటున్నారు. ఇప్పటికే సెప్టెంబర్ 30న మోత మోగిద్దాం పేరుతో టీడీపీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. మరోవైపు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి అక్టోబర్ 2న నిరాహార దీక్ష చేపట్టనున్నారు. ఈ విషయాన్ని ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెల్లడించారు. అదే రోజు ప్రజలు సైతం తమ సంఘీభావం తెలపాలని కోరారు. అక్టోబర్ 2న రాత్రి 7 గంటల నుంచి 5 నిమిషాల పాటు టీడీపీ అభిమానులందరూ తమ ఇంట్లోని లైట్లు ఆపి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. అంతేకా కుండా ఇంటి బయటకు వచ్చి కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపా లని విజ్ఞప్తి చేశారు.నంద్యాలలో చంద్రబాబు అరెస్ట్ జరిగిన ప్రాంతం లో శనివారం టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ భేటీలో అచ్చెన్నాయుడు సహా యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ, నక్కా ఆనంద్బాబు, అశోక్ బాబు, బీద రవిచంద్ర, నిమ్మ ల రామానాయుడు, బీసీ జనార్దన్రెడ్డి, వంగలపూడి అనిత తదితరు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికలకు టీడీపీజనసేన పొత్తు ఉండటంతో టీడీపీజనసేన సంయుక్త కార్యాచరణ కమిటీ ఏర్పా టు చేయాలని నిర్ణయించారు. ఈ జేఏసీ రాష్ట్రస్థాయిలో ఉంటుందని.. ఇకపై ప్రతి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాల్లో జనసేనతో సమన్వయం చేసుకుంటూ టీడీపీ కార్యకలాపాలు సాగుతాయని తెలిపారు. అటు చంద్రబాబు అరెస్ట్ వార్తలను తట్టుకోలేక ఇప్పటివరకు 97 మంది చనిపోయారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో చనిపోయిన 97 మంది పట్ల ఈ సమావేశంలో టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ సంతాపం వ్యక్తం చేసింది. కాగా టీడీపీ చేపట్టిన మోత మోగిద్దాం కార్యక్రమానికి జనసేన పార్టీ కూడా మద్దతు తెలిపింది. ఈ మేరకు చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ చేయనున్న మోత మోగిద్దాం కార్యక్రమంలో జనసైనికులు పాల్గొని విజయవంతం చేయాలని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రకు మద్దతు తెలిపిన టీడీపీకి ధన్యవాదాలు తెలిపారు. కృష్ణా జిల్లాలో అవనిగడ్డలో మొదలయ్యే వారాహి యాత్ర అక్టోబర్ 1 నుంచి 5 రోజులపాటు షెడ్యూల్ ఖరారు అయిందని తెలిపారు. అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన, కైకలూరు నియోజకవర్గాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో పాల్గొని అభిమానులు సక్సెస్ చేయాలని నాదెండ్ల మనోహర్ కోరారు.

# లోకేశ్కు నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

ఫార్మాట్ అని సీఐడీ స్పష్టం చేసింది. నారా లోకేశ్పై 120బీ, 409, 420, 34, 35, 36, 37,166,167,217 ఐపీసీ 13(1),13(2) సెక్షన్ల కింద కేసు నమోదైంది. నోటీసుల్లో 10 అంశాలను సీఐడీ పేర్కొంది. హెరిటేజ్ సంస్థ బ్యాంక్ వివరాలు తీసుకురావాలన్న సీఐడీ.. హెరిటేజ్ బోర్డు మినిట్స్ కూడా సమర్పించాలని పేర్కొం ది. హెరిటేజ్ కొనుగోలు చేసిన భూములకు చెల్లింపు లావాదేవీల వివరాలను సీఐడీ అడిగింది. కాగా, అమరావతి మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ డిజైన్ల ముసుగులో అప్పటి ప్రభుత్వ పెద్దలు సాగించిన భూదోపిడీపై మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు సీఐడీ కేసు నమోదు చేసింది. ఇందులో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రి పొం గూరు నారాయణ, చంద్రబాబు సన్నిహితులు, వ్యాపారవేత్తలు లిం గమనేని రమేష్, లింగమనేని వెంకట సూర్య రాజశేఖర్, రామకృష్ణ హౌసింగ్ లిమిటెడ్ డైరెక్టర్ అంజనీ కుమార్ తదితరు లను నిందితులుగా చేర్చింది.చంద్రబాబు కుమారుడు, అప్పటి మంత్రి లోకేశ్ను సైతం 14వ నిందితునిగా చేర్చింది.

### క్విడ్ప్రోకో ద్వారా..

టీడీపీ ప్రభుత్వ హయాంలో అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) అలైన్మెంట్ ఖరారు పేరిట జరిగిన భూ దోపిడీలో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుమారుడు లోకేశ్ కీలక పాత్ర పోషించినట్లు సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చెబుతోంది. ఈమేరకు ఈ కేసులో లోకేశ్ను ఏ-14గా చేర్చినట్లు న్యాయస్థానానికి సమర్పించిన మెమోలో పేర్కొంది. ఐఆర్ఆర్ అలైన్మెంట్ పేరిట చంద్రబాబు, లోకేశ్ క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారని, తద్వారా తమ కుటుంబానికే చెందిన హెరిటేజ్ ఫుడ్స్కు, లింగమనేని కుటుంబానికి చెందిన భూముల విలువ అమాంతం పెరిగేలా అక్రమాలకు పాల్పడ్డారని నిర్ధారించింది.

### సొంత కంపెనీకి భూములు

టీడీపీ ప్రభుత్వంలో సీఎంగా ఉన్న చంద్రబాబు అధికారిక నివాసంలోనే తనయుడు లోకేశ్ కూడా నివసించారు. రాజధాని ఎక్కడ నిర్మిస్తారన్నది ముందుగానే తెలియడంతో తాడేపల్లి, తుళ్లూ రు, మంగళగిరి మండలాల్లో ముందుగానే భూముల కొనుగోలు పేరిట దక్కించుకున్నారు. ఇక లింగమనేని రమేశ్ కుటుంబంతో క్విడ్ప్రోకోకు పాల్పడ్డారు. అందులో భాగంగా అమరావతిలో భూ ములు పొందారు. 2014 జులై 1న 7.21 ఎకరాలను కొనుగోలు చేస్తూ హెరిటేజ్ ఫుడ్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో తీర్మానం చేశారు. అనంతరం 2014 జులై 7న ఆ భూములు రిజిస్ట్రేషన్ చేయించారు. లింగమనేని రమేశ్ కుటుంబ సభ్యుల నుంచి 4.55 ఎకరాలు కొనుగోలు పేరిట దక్కించుకున్నారు. ఆ విషయం బయటకు పొక్కడంతో ఆ 4.55 ఎకరాలకు సేల్ అగ్రిమెంట్లు రద్దు చేసుకున్నారు. ఆపై అధికారులపై ఒత్తిడి తెచ్చి లింగమనేని, హెరిటేజ్ ఫుడ్స్ భూములకు దూరంగా వెళుతున్న ఐఆర్ఆర్ అలైన్మెంట్లు మార్పించారు. లింగమనేని రమేశ్ కుటుంబానికి చెందిన 355 ఎకరాలు, హెరిటేజ్ ఫుడ్స్ భూములను ఆనుకొని ఐఆర్ఆర్ వెళ్లేలా అలైన్మెంట్లు ఖరారు చేశారు.

## నోటీసులు ధైర్యంగా తీసుకున్నా..

(మొదటిపేజీ తరువాయి)

పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైకాపా అను బంధ విభాగంలా సీఐడీ మారింది. సంబంధంలేని వ్యక్తులను కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డేలేదు.. కానీ, అవినీతి జరిగిందని కేసు పెట్టారు. గత కొన్ని రోజులుగా లోకేశ్ కనిపించడం లేదని దుష్ప్రచారం ఎందుకు చేశారని నా వద్దకు వచ్చిన సీఐడీ అధికారులను ప్రశ్నించా. మీ కోసం ఎప్పు డూ దిల్లీకి రాలేదని అధికారులు చెప్పారు. ఇలాంటి దుష్ప్రచారం చేయడం కరెక్టు కాదని వారికి స్పష్టం చేశా. ఈ ప్రచారాన్ని సీఐడీ ఖండించకపోతే న్యాయపోరాటం చేస్తాం. మాకున్న 9.65 ఎకరాలు అమరావతి కోర్ క్యాపిటల్ నుంచి 40 కిలోమీటర్ల దూరంలో, జాతీయ రహదారి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. హెరిటేజ్ ప్లాంట్ పెట్టాలనే ఆలోచనతో ఆనాడు భూమి కొనుగోలు చేసి ఉండొచ్చు. నేను మంత్రి అయిన తర్వాత హెరిటేజ్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేశా. ఏనాడూ తప్పు చేయలేదు. జగన్ మాదిరిగా క్విడ్ ప్రోకోతో పవర్ ప్లాంట్, పేపర్, ఛానల్ పెట్టలేదు. హైదరాబాద్, బెంగళూరు, తాడేపల్లిలో ప్యాలెస్లు.. ఇతర ఆస్తులు ఎక్కడ కూడా వారి పేరుతో ఉండవు. మాకు సంబంధించిన ఆస్తులు మొత్తం మా పేరుతోనే ఉన్నాయి. జగన్ మాదిరిగా వాయిదాలు కోరి తప్పించుకునే అలవాటు నాకు లేదు. పదేళ్లుగా జగన్, విజయసాయిరెడ్డి బెయిల్పై బతుకుతున్నారు. వారు విదేశాల కు వెళ్లాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలి. వాళ్ల మాదిరిగా తల్లిని ఆసుపత్రిలో పెట్టి సీబీఐ నుంచి తప్పించుకునేందుకు మేం నాటకా లు ఆడలేదు. సీఐడీ అధికారులు వస్తే ధైర్యంగా నోటీసులు తీసుకున్నా. మాపై దొంగ కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఇన్నర్ రింగ్రోడ్డుకు సంబంధించి ఎలాంటి తప్పు జరగలేదు.. తప్పుడు కేసులు నిలబడవు. స్కిల్ డెవలప్మెంట్కు సంబంధించి డబ్బులు విడుదల చేస్తూ సంతకాలు చేసిన అజేయ కల్లం, ప్రేమ్చంద్రారెడ్డి పేర్లు ఎందుకు ఎఫ్ఐఆర్లో లేవో సీఐడీ చెప్పాలి. ఇది కక్ష సాధింపు తప్ప మరొకటి కాదు. ఎలాంటి ఆధారాలు లేని కేసు ఇది. న్యాయ పోరాటం చేస్తాం.. కచ్చితంగా న్యాయమే గెలుస్తుంది'' అని లోకేశ్ స్పష్టం చేశారు.

## గమ్యం దిశగా.. ఆదిత్య ఎల్ 1

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: భారత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆదిత్య ఎల్ 1 సోలార్ మిషన్ సక్సెస్ ఫుల్గా సాగుతోంది. ఆదిత్య ఎల్ 1 అనుకున్నట్లుగానే గమ్యం దిశగా పయణిస్తోంది. తాజాగా భూమి ప్రభావాన్ని తప్పించుకుని ముందుకు సాగుతున్నట్లుగా ఇస్రో వెల్లడించింది. 'స్పియర్ ఆఫ్ ఎర్త్ ఇన్ఫ్లుయెన్స్' దాటినట్లుగా తెలిపారు. ఇప్పటి వరకు 9.2 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణిం చి భూమి ప్రభావం ఉండే ఈ ప్రాంతాన్ని దాటేసిందని ఇస్రో వెల్ల డించింది. భూమి, సూర్యుడికి మధ్యలో ఉండే లాంగ్రేజ్ పాయింట్ దిశగా వెళ్తోంది. ఇస్రో చేపట్టిన ప్రయోగాల్లో రెండు స్పేస్ క్రాఫ్టులు మాత్రమే ఎర్త్ ఇన్ఫ్లుయెన్స్ని దాటి వెళ్లాయి. అందులో ఒకటి 'మంగళయాన్' కాగా, రెండోది ఆదిత్య ఎల్-1. అనుకున్న మార్గం లోనే ఎల్-1 పాయింట్ వద్దకు ఆదిత్య ఎల్-1 పయణిస్తోందని ఇస్రో ఎక్స్(ట్విట్టర్)లో తెలిపింది. సెప్టెంబర్ 2న శ్రీహరికోట రాకెట్ స్టేషన్ నుంచి పీఎస్ఎల్వీ ద్వారా ఆదిత్య ఎల్1 అంతరిక్షంలోకి వెళ్లింది. భూమి గురుత్వాకర్షణ శక్తి నుంచి బయటపడి తగిన వేగం పొందేందుకు పలుమార్లు భూమి చుట్టూ దీర్ఘవత్తాకారంలో చక్కర్లు కొట్టింది. దశల వారీగా ఆదిత్య ఎల్-1 ఆన్ బోర్డ్ ఇంజన్లను మం డించి శాస్త్రవేత్తలు కక్ష్యను మార్చారు. అనుకున్న వేగం సాధించిన తర్వాత ఎల్1 పాయింట్ వద్దకు ప్రయాణం మొదలుపెట్టింది. ఎల్-1 పాయింట్ సూర్యుడికి, భూమికి మధ్య ఉండే ఓ పాయింట్. ఇక్కడ సూర్యుడు, భూమి గురుత్వాకర్షణ శక్తులు బ్యాలెన్స్ అవుతుంటాయి. ఈ కక్ష్యలో ఆదిత్య ఎల్-1 స్థిరంగా ఉంటుంది. ఎల్-1 పాయింట్ వద్ద హాలో కక్ష్యలో తిరుగుతుంది. ఈ పాయింట్ భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉంది.

## ఉగ్రవాదంపై ఉదాసీన వైఖరా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై భారత్, కెనడాలు చర్చించుకోవాల్సిన అవసరం ఉందని భారత విదే శాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. ఆరోపణలకు కచ్చితమైన ఆధారాలను కెనడా అందించలేదని చెప్పా రు. ఆ దేశం.. ఉగ్రవాదంపై ఉదాసీనంగా ఉంటోందని విమర్శించా రు. ఉగ్ర వాదంపై ఉదాసీనంగా ఉంటున్న వైఖరే ప్రస్తుతం ప్రధాన సమస్య అని జైశంకర్ చురకలు అంటించారు. ముందుగా దాన్ని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పా రు. ఐక్య రాజ్య సమితి సర్వసభ్య సమావేశాల కోసం జైశం కర్.. అమెరికాకు వెళ్లారు. భారత విలేకరులతో తాజాగా వాషింగ్టన్లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా భారత్-కెనడా మధ్య దౌత్యపరంగా నెలకొన్న సమ స్యలపై ఆయన మాట్లాడారు. నిజ్జర్ హత్యపై నిర్దిష్టమైన సమాచారం ఇవ్వాలని కెనడాకు హితవు పలికారు జైశంకర్. ఈ అంశంపై ఇరుదేశాలు కలిసి చర్చించాలని, తద్వారా విభే దాలను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ''నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయం ఉందన్నది కెనడా ఆరోపణ. ఇందుకు సంబంధించి కెనడా దగ్గర కచ్చితమైన సమాచారం ఉం టే.. దాన్ని పరిశీలించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. భారత్ తలు పులు మూసుకొని కూర్చోలేదు. కానీ, కెనడా ఆ వివరాలు ఇవ్వాలి కదా అని జైశంకర్ పేర్కొన్నారు. కెనడాలో భారత దౌత్య కార్యాల యాలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిగిన విషయాన్ని జైశంకర్ గుర్తు చేశారు. చంపేస్తామని బెదిరింపులు సైతం వస్తున్నాయన్నారు. దీన్ని సాధారణ పరిస్థితిగా ఎలా పరిగణిస్తామని ప్రశ్నించారు. మరో దేశానికి అచ్చం ఇలాంటి పరిస్థితులు ఎదురైతే వారు ఎలా స్పంది స్తారని నిలదీశారు. వాక్ స్వేచ్ఛ పేరుతో దౌత్యవేత్తలపై బెదిరింపు లు ఎంతమాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు. భావ ప్రకట నా స్వేచ్ఛ గురించి భారత్కు ఇతరులు హితబోధ చేయాల్సిన అవ సరం లేదని కుండబద్దలు కొట్టారు. స్వేచ్ఛ పేరుతో హింసకు పాల్ప డటం అంటే.. దాన్ని దుర్వినియోగం చేసినట్లేనని జైశంకర్ గట్టిగా చెప్పారు.

## సుప్రీంలో చంద్రబాబు పిటిషన్ను విచారించే బెంచ్ ఖరారు..!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 : స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడి అరెస్ట్ తర్వాత పెద్ద పెద్ద లాయర్లతో ఈ కేసును వాదిస్తున్నారు. అయినా.. చంద్రబాబు కు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. ముందుగా ఏపీ హై కోర్టులో ఈ కేసును కొట్టివేయాలంటూ చంద్రబాబు వేసిన క్వాష్ పిటిషన్ ను ధర్మాసనం తోసిపుచ్చింది. అయినా చంద్రబాబు తరపున లాయర్లు వెనుకంజ వేయకుండా.. ఓటమిని ఒప్పుకోకుం డా సుప్రీం కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. ఒక్కసారి కూడా ఈ కేసును విచారించకుండానే అక్టోబర్ 3వ తేదీకి ధర్మాస నం వాయిదా వేసింది. కాగా, ఈ కేసును మంగళవారం రోజున సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఇక తాజాగా చంద్రబాబు వేసిన క్వాష్ పిటిషన్ను విచారించే బెంచ్ ఎవరనే దానిపై క్లారిటీ వచ్చింది. ఈ బెంచ్లో జస్టిస్ అనిరుద్ బోస్, జస్టిస్ బేలా త్రివేది లు ఉన్నట్లు తెలుస్తుంది. మరి అక్టోబర్ 3వ తారీఖున విచారించ నున్న ఈ కేసులో చంద్రబాబుకు ఉపశమనం లభిస్తుందా లేదా హై కోర్ట్ ఇప్పటికే కొట్టేసిన కేసును సుప్రీం కోర్టు కూడా కొట్టేస్తుందా అనేది వేచి చూడాలి.. అయితే, చంద్రబాబు తరపున వాదించే లాయర్లు వాదనను బట్టి ఆధారపడి ఉంటుందన్నది మరికొందరి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## వినాయక స్వామి వారి సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి



కాణిపాకం, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ.ర వినాథ్ తిల్హరి , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో రేణుక, సూపరింటెంట్ కోదండపాణి, ఐరాల ఎమ్మార్వో, సి.ఐ రవిశంకర్ రెడ్డి, కాణిపాకం ఎస్సై, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామి వారి సన్నిధిలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి



కాణిపాకం, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ నామవరపు రాజేశ్వర రావు గారు, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామి వారి సన్నిధిలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి



కాణిపాకం, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ అనిల్ బి. కట్టి గారు, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ సూపరింటెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రెవెన్యూ ఉపాధ్యక్షులుగా కే.అమర్‌నాథ్ ఎంపిక



చిత్తూరు, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :నేడు విజయవాడలో జరిగిన రెవెన్యూ శాఖ రాష్ట్ర ఎన్నికల లో చిత్తూరు జిల్లా రొంపిచర్ల తహసిల్దార్ కే. అమర్నాథ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగిందని వీరికి జిల్లా రెవిన్యూ అసోసియేషన్ సెక్రటరీ హుస్సేన్, కలెక్టరేట్ రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ పార్థ సారథి,హేమాద్రి రాజు, చిత్తూరు, పలమనేరు, నగరి, కుప్పం డివిజన్ల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, సభ్యులుశుభాకాంక్షలు తెలిపారు.

## యాలి వాహనంపై ఊరేగిన పార్వతి తనయుడు

కాణిపాకం, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శని వారం నాడు యాలి వాహనంపై పార్వతి తనయుడు ఊరేగారు ఈ ఉత్సవానికి నరసింహారెడ్డి అండ్ సన్స్ అగరంపల్లి పిసు బ్బారెడ్డి అండ్ సన్స్ చినకాంపల్లి మరియు దేవస్థానం వారిచే ఉభయ దారులుగా వ్యవహరించారు ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు ధూప దీప నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు రాత్రి సిద్ధి బుద్ధి సమేత వినాయక స్వామి వారికి ఉభయదారులు ఉభయవాస తీసుకురాగా ఆలయాలంకరణ మండపంలో స్వామివారి ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితుల మంత్రచనాల మధ్య స్వా మివారిని యాలి వాహనంపై ఆసీనులు చేశారు వివిధ రకాల పుష్పాల్లతో అలంకరించిన యాలి వాహనంపై పార్వతి తనయుడు కాణిపాక పుర వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు ఈ కార్యక్ర మంలో ఈవో వెంకటేష్ చైర్మన్ మోహన్ రెడ్డి కృష్ణారెడ్డి ఏ ఈ ఓ ఎస్ విక్రృష్ణారెడ్డి ఆలయ సిబ్బంది భక్తులు ఉబయదారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం



- ఘనంగా ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం
- ప్రత్యేక వైద్యులతో వైద్య పరీక్షలు ఉచితంగా వ్యాధి నిర్ధారణ, మందుల పంపిణీ మెడికల్ క్యాంపుకు సంబంధించి ఏర్పాట్లు బాగున్నాయి
- ప్రతికుటుంబానికి, ప్రతి వ్యక్తికి నాణ్యమైన వైద్య సేవలు అందివ్వాలి : జిల్లా ప్రత్యేక అధికారి
- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్
- రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు : చిత్తూరు శాసన సభ్యులు

చిత్తూరు,సెప్టెంబర్ 30, మనం న్యూస్ : ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి నాణ్యమైన వైద్య సేవలు అందివ్వాలని ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ప్రారంభించినదని జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్ పేర్కొన్నారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని టెలిఫోన్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు నగర మేయర్ అముదలతో కలిసి ప్రారంభించగా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రమ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ప్రభావతి దేవి, డిసిహెచ్ఎస్ రాజశేఖర్ రెడ్డి, కమిషనర్ డా. జె అరుణ,చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరి ఆరోగ్యానికి రక్షగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకొని వెళ్లాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కి,ప్రతి గడపకు ప్రతి గ్రామానికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఉద్దేశ్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని,



జిల్లాలో 478 క్యాంపులలో ప్రత్యేక వైద్యులను ఏర్పాట్లుచేశామని,11 రకాల వ్యాధులకు సంబంధించి ప్రత్యేక వైద్యులు వారి సేవలను వ్యాధిగ్రస్తులకు అందించాలన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలందరికీ ఉచితంగా వైద్య సేవలు అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారంచుట్టారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టడం జరిగిందని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మెరుగైన వైద్య సేవలు పొందాలన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజల ఆర్థిక సంక్షేమ పథకాలతో పాటు అత్యంత ప్రాధాన్యమైన ఆరోగ్యానికి సంబంధించి చర్యలు తీసుకోవడం దానికి అనుగుణంగా గత 15 రోజుల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన విధి విధానాల మేరకు దశలవారీగా వాలంటీర్లు వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఇంట్లోని ప్రతి ఒక్కరిని పలకరించి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని అనారోగ్యం ఉన్న వారిని గుర్తించి ఆ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి తగిన మందులు ఇవ్వడం జరిగిందని, అనంతరం చికిత్సల కోసం అవసరమైన డాక్టర్ల వద్దకు వెళ్లేందుకు టోకన్లు ఇవ్వడం జరిగిందని టోకెన్లు పొందిన వారు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శిబిరాలకు రావడం, శిబిరాలలో 11 రకాల వ్యాధులకు సంబంధించి ప్రత్యేక వైద్యులు సేవలు అందిస్తుండడం వారికి అవసరమైన మందులు ఇస్తుండడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమం ద్వారాముఖ్యమంత్రి కి ప్రజల ఆరోగ్యం పట్ల ఉన్న శ్రద్ధను తెలియజేస్తుందనన్నారు. చిత్తూరు మేయర్ అముద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఒక గొప్ప ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సంబంధించిన అధికారులు అందరూ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రత్యేక వైద్యులు డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ గత 15 రోజులుగా ఇంటింటికి వెళ్లి వ్యాధులను గుర్తించి వ్యాధిగ్రస్తులను క్యాంపుకు తీసుకురావడం జరిగిందని, ఎక్కడికి వెళ్ళకుండా పది రకాల సేవలను ప్రత్యేక వైద్యుల ద్వారా అందిస్తుండడం జరుగుతోందని అన్నారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టడం జరిగిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలన న్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ప్రభావతిదేవి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా 32 జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటి నుండి నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో, పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలోనూ మొత్తం 478 జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.జిల్లా కోఆర్డినేటర్ డా.జనార్ధన్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగాప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య వివరాలతో కూడిన డేటాను ప్రత్యేక కేస్ షిట్‌లో అందిస్తున్నట్లు వివరించారు. ఈ కేస్ షీట్ బుక్ లెట్ను భద్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్య పరీక్షలు వివరాలను తదుపరి పరీక్షల కోసం వినియోగించుకోవచ్చని చెప్పారు. వైద్య శిబిరంలో మరింత మెరుగైన చికిత్సల అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ ద్వారా ఉచితంగా మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని చెప్పారు.కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఏడు అర్బన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోనూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహించడానికి అవసరమైన చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు.ఈ కార్య క్రమంలో భాగంగా వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించి ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తిస్తున్నారని, వైద్య సిబ్బంది సర్వే నిర్వహించి ఇంటి వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పలువురికీ కంటి అద్దాలను పంపిణీ చేశారు.అంతకుముందు రాష్ట్ర ప్రత్యేక అధికారి వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. ఏ కౌంటర్లో ఎలాంటి వైద్య సేవలు అందుతున్నాయి, ప్రత్యేక వైద్యులు ఎంత మందిని ఏర్పాటు చేశారు, రోగులకు ఎలా అవగాహన కల్పిస్తున్నారు? మందుల పంపిణీ వంటి అంశాలను పరిశీలించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్స్ లను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో డిఐఓ డా.రవిరాజు, జెడ్పిమహిళా స్థాయి సంఘ చైర్‌పర్సన్ భారతి, సహాయ కమిషనర్ గోవర్ధన్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సంబంధిత అదికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిరుమలలో భక్తుల జన సంద్రం

- ఐదు కిలోమీటర్ల వరకు విస్తరించిన క్యూ లైన్లు
- తిరుపతి, తిరుమలలో వాహనాలతో నిండిన అన్ని పార్కింగ్ ప్రాంతాలు
- తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వరకు క్యూలో తమిళనాడు బస్సులు
- పెరటాసి నెల, వరుస సెలవులు
- సర్వదర్శనం భక్తులకు 48 గంటలు
- భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ మెరుగైన సేవలు



తిరుమల, సెప్టెంబరు 30, మనం న్యూస్ : పవిత్రమైన పెరటాసి మాసంలో రెండవ శనివారంతో పాటు అక్టోబర్ 2వ తేదీ వరకు వరుస సెలవులు ఉండడంతో తిరుపతి, తిరుమలకు వెళ్లే రహదారులన్నీ భక్తులతో నిండిపోయాయి. అలిపిరి వద్ద వున్న పార్కింగ్ ప్రాంతాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. అలిపిరి నుండి ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వరకు తమిళనాడు రాష్ట్రం నుండి వచ్చిన బస్సులతో నిలిచి ఉన్నాయి. శుక్రవారం నుంచి అలిపిరి రహదారికి ఇరువైపులా బస్సులు బారులు తీరాయి. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1 మరియు 2, నారాయణగిరి షెడ్లలోని అన్ని కంపార్ట్మెంట్లు నిండిపోయి, క్యూ లైన్లు నందకం విశ్రాంతి భవనం దాటి ఐదు కిలోమీటర్లకు పైగా విస్తరించాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శనం, అన్నప్రసాదాలు, వసతి తదితర అంశాలపై టీటీడీ ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టింది. టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఆదేశాల మేరకు టీటీడీలోని అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గురువారం నుండి క్యూ లైన్లలో వున్న భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు, మజ్జిగ నిరంతరాయంగా టీటీడీ అందిస్తోంది. దాదాపు 2500 మంది శ్రీవారి సేవకులు నిరంతరాయంగా భక్తులకు సేవలు అందిస్తున్నారు. వైకుంఠం కంపార్ట్మెంట్లు, నారాయణగిరి షెడ్లు, బయట క్యూ లైన్లు, లగేజీ కౌంటర్లు, లడ్డూ కౌంటర్లు, అన్నప్రసాదం, రిసెప్షన్, కల్యాణకట్ట, ఆలయంలోపల క్యూ లైన్ల నిర్వహణ, చెప్పుల్ స్టాండ్లు మొదలైన వాటి వద్ద వివిధ షిఫ్టుల్లో సేవలందిస్తున్నారు. వివిధ శాఖలు యాత్రికుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ వేచి ఉన్న యాత్రికులకు సౌకర్యాలు కల్పిస్తున్నాయి. సెప్టెంబర్ 30వ తేదీ నాటికి శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి టోకెన్ లేని భక్తులకు దాదాపు 48 గంటల సమయం పడుతోంది. టీటీడీ రేడియో మరియు బ్రాడ్కాస్టింగ్ విభాగం ఈ విషయమై తెలుగు, తమిళం, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీష్ భాషలలో నిరంతరం ప్రకటనలు చేస్తోంది. దర్శనం కోసం ఎక్కువ సమయం వేచి ఉండవలసి వస్తోంది. కావున ఈ దర్శన సమయాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులు తమ తీర్థయాత్రను రూపొందించుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## టిడిపి, జనసేన పార్టీ ఆధ్వర్యంలో మూడు నామాలు నెత్తికి వేసుకుని నిరసన

- టిడిపి జనసేన పార్టీ నాయకులు అమర నిరాహార దీక్ష చేపట్టారు
- 2024 ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి ప్రజలే బుద్ధి చెప్తారు
- మండల పార్టీ అధ్యక్షులు ఎన్.పి. జయప్రకాష్
- జనసేన పార్టీ నాయకులు

బంగారుపాలెం, సెప్టెంబర్ 30, మనం న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేయడం మానుకోవాలని బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయ ప్రకాష్. పార్లమెంటు సభ్యులు 17శీ గోలపల్లి సర్పంచ్ సంఘం అధ్యక్షులు కోకో ప్రకాష్ నాయుడు. వంశి. తెలుగుదేశం పార్టీ తగ్గువారిపల్లి వైసర్పంచి మండల వైస్ ఉపాధ్యక్షులు లోకనాథ్ నాయుడు.వంశి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులు 170 గొల్లపల్లి సర్పంచ్ సంగం అధ్యక్షులు కోకో ప్రకాష్ నాయుడు. జనసేన పార్టీ నాయకులు అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ 74 ఏళ్ల వయసు గల మాజీ ముఖ్యమంత్రికి నారా చంద్రబాబు నాయుడిని అక్రమ కేసులు పెట్టి వైఎస్ఆర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని అరెస్టు చేయించడం న్యాయం కాదని అన్నారు. అనంతరం 22 రోజులుగా చంద్రబాబుకు జైల్లో పెట్టము భావ్యం కాదని అన్నారు.14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి. 45. సంవత్సరాలుగా ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం ఒకటై మాజీ ముఖ్యమంత్రిని చంద్రబాబును అరెస్ట్ చేయను న్యాయం కాదని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. అలాగే త్వరలో రానున్న 2024. ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పే కాలం దగ్గరపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జనార్ధన్ గౌడు. జంబు వారి పల్లి మాజీ సర్పంచ్ కమలాద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు .వంశి. మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు నాగరాజు నాయుడు. తగ్గువారిపల్లి వైస్ సర్పంచి లోకానంద నాయుడు తెలుగు యువత రమేష్. మొగిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంజు. జెసిపి శివ. రైతు నాయకుడు రాజన్న నాయుడు. మండల ప్రచార కార్యదర్శి జాకీర్. పూతలపట్టు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి. రాధిక. దేవాని. 170 గొల్లపల్లి తెలుగుదేశం పార్టీ రమణ. వాసు నాయుడు. అను. రవి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు. (కవి.) చంద్రశేఖర్. రాజా. జనసేన పార్టీ నాయకులు బాలు. శాంతమూర్తి.గజపతి. రామ్మూర్తి. భాస్కరు. దిగువ రాగమని పెంట గ్రామస్తులు జనసేన పార్టీ నాయకులు పలువురు తెలుగు పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## వినాయక స్వామి వారి దేవస్థానంలో గణేష్ దీక్ష మాలధారణ



కాణిపాకం, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : శ్రీ స్వామివారి ఆలయానికి విచ్చేసిన గణేష్ దీక్ష మాలాధారణ తీసుకున్న శ్రీకాకుళం జిల్లా కొత్తపేట చెందిన 25 మంది గణేష్ దీక్ష భక్తులు, మరియు తెలంగాణ ఖమ్మం జిల్లా సత్తుపల్లి చెందిన 40 మంది గణేష్ దీక్ష మాలాధారణ బృందం ఈరోజు గణేష్ దీక్ష ఇరుముళ్ళ చెల్లించడానికి స్వామివారిని దర్శించుకుని ఇరుముళ్ళ చెల్లించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, సూపరింటెంట్ కోదాడపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారానికి కార్మిక వర్గం కదం తొక్కండి

- రాధాకృష్ణ పిలుపు

తిరుపతి, సెప్టెంబర్ 30, మనం న్యూస్: ఏఐటియుసి తిరుపతి నగర కార్యదర్శి వర్గ సమావేశం బైరాగి పట్టెడలో గల సిపిఐ కార్యాలయంలో అధ్యక్షులు కేవై రాజా అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతి థిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ హాజరై ప్రసం గించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు కార్మిక చట్టాలలో మార్పులు తీసుకువచ్చి కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్నారని .కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పె ద్ద ఎత్తున పోరాటాలకు కార్మిక వర్గం కదం తొక్కాలి అని ఆయన పిలుపు నిచ్చారు తిరుపతి మహానగరం ఇక్కడ వేలాది మంది కార్మికులు టీటీడీ లోను మున్సిపాలిటీలోనూ యూనివర్సిటీలలోనూ హాస్పిటల్స్ లో ఎక్కు వ మంది కార్మిక వర్గం పనిచేస్తున్నారు. వీరికి కనీస హక్కులు కనీస వేతనాలు ఉండటం లేదు హక్కుల గురించి మాట్లాడితే విధులలో నుంచి తీసివేయడం సర్వసాధారణమైపోతుంది కార్మిక వర్గం హక్కుల కోసం పోరా డాల్సిన సమయం ఆసన్నమైందని కార్మికవర్గం పోరాటాలతోనే విజయం సాధిస్తుందని హక్కులు నిలబడతాయని కనీస వేతనాలు అమలు అవుతా యని ఆయన అన్నారు ఈ సమావేశానికి ఏఐటియుసి నగర ప్రధాన కా ర్యదర్శి ఎన్ డి రవి రానున్న కాలంలో తిరుపతి నగరంలో చేపట్టవలసిన కార్యక్రమాలను ఆయన వివరించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమం లో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరాములు. ఏఐటీయూసీ నగర ఆఫీస్ బేరర్స్ శెట్టిపల్లి రవి మహేంద్ర వెంకటేష్ శ్రీనివాసులు దొరస్వామి బాబు సురేష్ బాల రమేష్ ప్రమీల పార్వతి సమితి సభ్యులు పాల్గొన్నారు.

- సూటిగా ప్రశ్నించిన విజయసాయిరెడ్డి
- విజిల్లు ఊదడం.. హారన్లు మోగించడం
- ఇవన్నీ ఎవరి కోసం?
- రాష్ట్ర ప్రజల కోసమా? లేక దేశం కోసమా?
- జన్మభూమి కమిటీలు మొదలు రాఎజధాని కుంభకోణాలు
- ప్రతి విషయంలో కూడా 5 ఏళ్ల పాటు అడ్డంగా మేత
- అలా తినేసిన బకాసురలంతా కూడా కంచాలు మోగిస్తారా?

# అవినీతి బాబు కోసం కంచాల మోతనా?




తిరుపతి ప్రెస్‌క్లబ్, సెప్టెంబర్ 30, మనం న్యూస్: విజయసా యిరెడ్డి ఇంకా ఏమన్నారంటే...:ఎవరి కోసం మోత కార్యక్రమం?: టీడీపీ వారు ఏదో కంచాల మోత మోగించారు. నేను మూడు ప్రశ్నలు సంధిస్తున్నా ను.1. లంచాలు తీసుకుని కంచాలు కొడతారా?2. బకాసురు డి బావమ రిదిలు శ్రీకృష్ణుడి వేషం వేస్తారా?3. అవినీతికి పాల్పడి సిగ్గు పడాల్సిన వారంతా సింగారం చేసుకుని బయటకు వచ్చి కంచాలు మోగి స్తారా? ఇది టీడీపీ నాయకత్వం, కార్యకర్తలు తెలుసుకోవాలి. 2014 నుంచి 2019 వరకు, 5 ఏళ్లపాటు మోగించిన అవినీతి ఏదైతే ఉందో.. ఆ అ వినీతి మోత వల్లనే చంద్రబాబు ఇంట్లో ఈగల మోత.. జైల్లో దోమల మోత అన్నట్లుగా ఉంది. అందుకే ఆయన ఈరోజు ఈ పరిస్థితికి దిగజా రాడు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. అరెస్టు చేసింది సీఐడీ. ఇది ని ర్వివాదాంశం. ఆ కేసును, అరెస్టును, రిమాండ్ను క్వాష్ చేయడానికి సీఐ డీ కోర్టు, హైకోర్టు, సుప్రీంకోర్టు వరకు వెళ్లినా, వారికి రిలీఫ్ దొరకలేదు. అన్ని ప్రాథమిక సాక్ష్యాధారాలు పక్కాగా ఉన్నాయి కాబట్టే, చంద్రబాబు గారు ఈరోజు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇది ఆయన తెలుసుకోవాలి.

కంచాలు ఎవరి కోసం మోగించారు? ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసమా? రాష్ట్రం కోసమా? దేశం కోసమా? విజిళ్లు ఊదారు. హారన్లు మోగించారు. ఎవరి కోసం అవన్నీ..వాటన్నింటి కోసమా ఈ కార్యక్రమం?: స్కిల్ డెవలప్మెంట్ స్కామ్లో చంద్రబాబు చేసిన పని ఏమిటి?నిరుద్యోగుల కంచాల్లో అన్నం పెట్టి, బడుగు, బలహీనవర్గాలకు చెందాల్సిన డబ్బును తినేసి, దోచుకుని, అలా అడ్డంగా తిన్నదానికి గుర్తుగా.. జన్మభూమి కమిటీలు మొదలు రాఎజధాని కుంభకోణాల వరకు ప్రతి విషయంలో కూడా 5 ఏళ్ల పాటు అడ్డంగా తినేసిన బకాసురలంతా కూడా కంచాలు మోగిస్తారా? జగన్గారి ప్రభుత్వం ఈ నాలుగేళ్ల పాలనలో నిరుపేదలకు దాదాపు రూ. 2.35 లక్షల కోట్లు వివిధ సంక్షేమ పథకాల కింద అందిస్తే.. చంద్రబాబు తన 5 ఏళ్ల పాలనలో నిరుపేదలకు ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేయకుండా.. కేంద్రం నిధులు కానీ, రాష్ట్ర నిధులు కానీ ఉఫ్మని ఊదేసినందుకు గుర్తుగా.. ఈ కార్యక్రమం చేశారా? అవినీతి చేసి బస్సులో పడుకున్నాను అని డ్రామాలు ఆడినందుకు గుర్తుగా కంచాలు మోగించారా? ఏ మొహం పెట్టుకుని..: ఏ మొహం పెట్టుకుని అవినీతికి పాల్పడి, చట్టబద్ధంగా అరెస్టు అయిన ఒక వ్యక్తి న్యాయస్థానాన్ని, చట్టాన్ని ఎలా అపహాస్యం చేస్తారు?అవినీతి అక్రమం. అరెస్టు సక్రమం. అలాంటప్పుడు అవినీతి సక్రమం. అరెస్టు అక్రమం అంటున్న టీడీపీ వాళ్లను ఏమనాలి? నిజంగా మీకు చట్టం అంటే గౌరవం ఉందా? రాజ్యాంగం మీదకానీ, చట్టం మీద కానీ నమ్మకం లేనటువంటి సంఘవిద్రోహ శక్తులు ఎవరైనా ఉన్నారంటే.. వారు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే. చంద్రబాబు అవినీతికి, ఆయన చేసిన స్కిల్స్కామ్లో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ కూడా కేసును నిర్ధారించి నలుగురిని అరెస్టు చేసిన విషయం మర్చిపోవద్దు. అక్కడ కదా మోగించాల్సింది..:2 వారాలుగా లోకేశ్బాబు ఢిల్లీలో దాక్కున్నాడు. ఒకవేళ చంద్రబాబు అరెస్టు అక్రమమని భావిస్తే.. ఈడీ చేసిన నాలుగు అరెస్టులు అక్రమమని భావిస్తే.. ఈడీ ఆఫీస్ ఎదుట నిలబడి కంచాలు కొడితే బాగుండేది. ఇక్కడ రాష్ట్రంలో అందరినీ కంచాలు కొట్టమనడంలో అర్థం ఏముంది? నలుగురిని అరెస్టు చేసింది కేంద్ర సంస్థలు మాత్రమే. అలాంటప్పుడు రాష్ట్రపతిగారి దగ్గర, ప్రధానిగారి దగ్గర, హోం మంత్రిగారి దగ్గర, వారి కార్యాలయాల ముందు నిలబడి.. తమకున్న నలుగురు ఎంపీలు.. (ముగ్గురు లోక్సభ సభ్యులు. ఒకరు రాజ్యసభ సభ్యుడు).. ఇంకా ఈరోజు టీడీపీకి తొత్తులు గా పని చేస్తున్న వారందరినీ.. పురందేశ్వరి కానీ, సీపీఐ నారాయణ కా నీ, రామకృష్ణకానీ, రేవంత్రెడ్డి కానీ, సుజనాచౌదరి కానీ, సీఎం రమేశ్ కానీ, సత్యకుమార్ కానీ, జయప్రకాశ్నారాయణ కానీ.. వారందరినీ ప క్కన నిలబెట్టుకుని, ఢిల్లీలో కంచాలు కొట్టిస్తే బాగుండేది. భారత ప్రభు త్వ ఆదాయపు పన్ను శాఖ, రూ.118 కోట్ల చంద్రబాబు అవినీతిని గుర్తు పట్టింది. అది అవినీతి సొమ్మే అని నిర్ధారించి, షోకాజ్ నోటీస్ ఇచ్చింది. అదికేంద్ర ఆర్థిక శాఖ కిందకు వస్తుంది కాబట్టి.. ప్రైవాటన్నింటితో పాటు, ఆర్థిక శాఖ కార్యాలయం ఎదుట కూడా కంచాలు, గ్లాస్లు, గిన్నెలు మోగి స్తే బాగుండేది. ఇదే నా సవాల్: అసలు మీరు ఏం చెప్పదల్చుకున్నారు రాష్ట్ర ప్రజలకు? మీరు అవినీతిపరులు కాదని చెప్పుకోదల్చుకున్నారా? అ లా అయితే మీరు దర్యాప్తు సంస్థల ముందు నిలబడండి. స్టేలు కోరవ ద్దు. విచారణకు మీరు రెడీ కావాలి. సీఐడీ దర్యాప్తుకు సహకరించాలి. స్టే తెచ్చుకోకుండా విచారణ పూర్తైతే మీరు నీతిమంతులా? అవినీతిమంతు లా అన్నది తేలిపోతుంది.ఈ విషయం మీకూ తెలుసు. రాష్ట్ర ప్రజలందరి కీ తెలుసు. మీరు నిజంగా నీతిమంతులైతే ఈ సవాల్ స్వీకరించి.. 10 కేసుల్లో మీరు ఎక్కడైతే స్టేలు తెచ్చుకున్నారో.. ఆ స్టేలు ఎత్తివేయాలని కోర్టులను కోరాలి. మీరు నీతిమంతులు అనుకుంటే, ఇలాంటి పనులు చే యొద్దు. చట్టం, మీద నమ్మకం పెట్టుకోండి. న్యాయవ్యవస్థ ఏం చెప్పిం దో అది పాటించండి.అవినీతికి పాల్పడిన వారు ఈ ప్రదర్శనలు, అర్ధన గ్న ప్రదర్శనలు, జలదీక్షలు ఎందుకు చేస్తున్నారు? వాటి వల్ల ఏమిటి ప్ర యోజనం? అవినీతిమయంగా మారిన తెలుగుదేశం పార్టీలో నీతివంతులు ఎవరైనా ఉంటే.. వాటిలో భాగస్వామ్యం కావొద్దు.ప్రజలకు ఏం చెబుతారు?: మొన్నటి వరకు చంద్రబాబు, ఆయన కుమారుడు ఏమన్నారు? మీరు ఏం పీక్కుంటారో పీక్కోండి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ సీఐడీ, కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ.. ఇప్పుడు అన్ని ఆధారాలతో కేసులు పెట్టి, అరెస్టు చేస్తే.. మీరు ప్రజలకు ఏం చెప్పుకుంటారో చెప్పుకోండి. తండ్రి అరెస్టు కాగానే ప్రవాసంలోకి వెళ్లిన కొడుకుని ఎవరైనా ధైర్యవం తుడు అంటారా? లేక ఉత్తర కుమారుడు అంటారా? రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి.

## బెయిల్ నిరాకరించడంతో గుండెపోటుతో మృతి

- గాలి సుధాకర్ నాయుడు



తొట్టంబేడు, సెప్టెంబర్ 30, మనం న్యూస్: తొట్టంబేడు మండలంలోని దిగువ కొణతనేరి గ్రామానికి చెందిన గాలి సుధాకర్ నాయుడు తెలుగుదేశం పార్టీ వీరాభిమానిగా గుర్తింపు పొంది గత 20రోజులుగా రాజమండ్రి సబ్ జైలులో 73 సంవత్సరాల వయసులో 14 సంవత్సరాలు ముఖ్యమంతిగా 15 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నటువంటి చంద్రబాబు నాయుడుకి అవినీతి మచ్చ లేని మహా నాయకుడిగా ప్రపంచ దేశాలలో పేరు పొందిన నాయకుడికి జైలు శిక్ష అని ఆవేదన చెందుతు ఇంట్లో టీవీ చూస్తు వార్తలు విని సొమ్మశిల్లి పడిపోవడం జరిగింది. వెంటనే కుటుంబ సభ్యులు హుటాహుటిగా శ్రీకాళహస్తి హాస్పిటల్‌కి తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలో మరణించడం జరిగింది. ఆయన భౌతికయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, దివంగత నేత మాజీ శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ పోతుంగుంట గురవయ్య నాయుడు గారి కుమారుడు పోతుంగుంట డాక్టర్ రాజేష్ నాయుడు,సర్పంచ్ గాలి బాలాజి నాయుడు, కొణతనేరి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామినాథన్‌కు నివాళులు



కుప్పం, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : ప్రముఖ విప్లవ పితామహుడు భారత వ్యవసాయ శాస్త్రవేత్త మాజీ పార్లమెంటు సభ్యులు ఈ నెల 28 న స్వర్గస్తులైనందుకు బాధ హూ దాయాలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాటని డిపార్ట్మెంట్ వారికి సంతాపం ప్రకటించడమైన ది వారి సేవలను కొనియాడారు ఈనాడు ప్రపంచంలో ఆకలిని పే దరికాన్ని తగ్గించడంపై అతను చేసిన కృషిని ప్రశంచడం జరిగింది కళాశాల ప్రిన్సిపల్ జింక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చెన్నైలో జ న్మించిన స్వామినాథన్ ప్రపంచ గర్వించదగ్గ ప్రముఖ వ్యవసాయ జ న్య శాస్త్రవేత్త హరిత విప్లవ పితామహుడు అని కొనియాడారు ఎన్నో రకాలైన కొత్త కొత్త వరి వంగడాలను, గోధుమ పంటలపైన పరి శోధనలను చేసి ఆహార ఉత్పత్తులు గణనీయంగా ఉత్పత్తి చేసిన మ హానుభావుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నారాయణమూర్తి, అపర్ణాదేవి, ప్రభుదాస్, వెన్నెల మరియు విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు

## జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి వ్యక్తికి ఆరోగ్య కార్డు

- జడ్పిటిసి శ్రీనివాసులు



శాంతిపురం, సెప్టెంబర్ 30, మనం న్యూస్: శాంతిపురం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం మండల పరిధిలోని సోగడబల్ల గ్రామంలో లాంచనంగా ప్రారంభించారు. ప్రతి కుటుంబంలోని ప్రతి సభ్యుని ఆరోగ్య స్థితిని పరీక్షించి హెల్త్ కార్డులను మంజూరు చేయనున్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఇప్పటికే వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న విషయం తెలిసింది. జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి వ్యక్తి యొక్క ఆరోగ్య స్థితిని గుర్తించి ఆరోగ్య కార్డులు మంజూరు చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఆ వ్యక్తికీ అవసరమైన చికిత్సలు చికిత్సలు అందించుటకు వీలుగా ఉంటుందని ప్రభుత్వం భావించి ఆరోగ్య కార్డులను మంజూరు చేస్తున్నారు. నెట్వర్క్ ఆసుపత్రుల ద్వారా ఆరోగ్య శ్రీ పథకంలో ఉచిత వైద్యం అందించుటకు మరింత సులభతరం కానున్నది ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమమాలిని, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమ్మ చంగప్ప, కృష్ణమూర్తి, సర్పంచ్ భాస్కర్, డాక్టర్లు వంశీకృష్ణ, ప్రసాద్, మని, వెంకటసాయి, సూపర్వైజర్ శశికళ ఏఎన్ఎంలు జ్యోతి వల్లెమ్మ అరుణ హసీనా గ్రేటా ఎమ్మెల్యే హెచ్ పి లు ఆశ వర్కర్లు పలు సచివాలయ సిబ్బంది పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎద్దుల కొండ బీట్లో మొక్కలు పెంపకం



సోమల, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : సోమల పంచాయతీలోని ఎద్దుల కొండ బీట్ నందు అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం చేపట్టారు. శనివారం సుమారు 4500 రావి, మద్ది, నేరేడు మొక్కలను నాటారు. అలాగే నీటి నీల్వల కోసం పాదులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎఫ్ ఎస్ ఓ రాకేష్ మాట్లాడుతూ ఉన్నతాధికారులను ఆదేశాల మేరకు మొక్కల పెంపకం చేపట్టినట్లు తెలిపారు. చెట్లుగా ఎదుగేంత వరకు రక్షణ ఏర్పాటు చేసి సంరక్షణ చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ బి ఓ రామచంద్ర , వీఎస్ ఎస్ ఛైర్మన్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీ శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో అలరించిన హరినామ సంకీర్తన



శ్రీసిటీ, సెప్టెంబర్ 30, మనం న్యూస్: పెరటాసి మాసం రెం డవ శనివారం రోజున ఇరుగుళం గ్రామానికి చెందిన భజన బృంద కళాకారులు చేసిన హరినామ సంకీర్తనలతో శ్రీసిటీ నర్సరీలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది.శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి పూజానంతరం, శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో జరిగిన భజన కార్యక్రమంలో, ఇరుగుళం గ్రామానికి చెందిన శ్రీ తిరు వెంకట రామానుజ భక్త సమాజం కళాకారుల బృదం భక్తి ప్రపత్తులతో మధురంగా ఆలపించిన హరి సంకీర్తనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.భజన బృందానికి నాయకుడు గుణ శేఖర్ మాట్లాడుతూ నవ విధ భక్తి మార్గాలలో నామ సంకీర్తనలు, భజనలు భగవంతునికి మిక్కిలి ప్రీతికరమని చెబుతూ, నిత్యం హరి నామస్మరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు చురుగ్గా పాల్గొన్నారు. భక్తులందరికీ తీర్థ, అన్నప్రసాదాలు అందజేశారు.

## బాబుకు మద్దతుగా నేడు ఐటీ ఉద్యోగుల భారీ ర్యాలీ

కుప్పం, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ.. ఆయనకుమద్దతుగా మేమున్నామంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, డాక్టర్లు, అడ్వకేట్లు, టీచర్ల ఆధ్వర్యంలో ఆదివారంకుప్పంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీకంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ఈ భారీ ర్యాలీలో టిడిపినాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతంపలకాలని ఆయన పిలుపునిచ్చారు.

## చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి అసత్య ప్రచారం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

- దేశం గర్వించదగ్గ నాయకుడు చంద్రబాబును జైల్లో పెట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి
- బాబు కోసం మేము సైతం ప్రచారంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా



కుప్పం, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించిచంద్రబాబుపై తప్పుడు కేసు బనాయించి బరాయించడమే కాకుండా అసత్య ప్రచారం చేస్తూ దేశం గర్వించదగ్గ నాయకుడు చంద్రబాబును జైల్లో పెట్టిన దుర్మార్గుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్. భాష ఆరోపించారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం ఆయన తదితర ప్రాంతాలలో చంద్రబాబు కోసం మేము సైతం అనే కరపత్రాలు పంపిణీ చేస్తూ క్రిష్ణగిరి బైపాస్ రోడ్ నందు ప్రచారం. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ప్రదాత, మహానేత చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి అసత్య ప్రచారాలు చేసుకుంటున్న సైకో గ్యాంగ్‌కు ప్రజలు తొందరలోనే బుద్ధి చెప్తారన్నారు. మహిళలు పెద్ద ఎత్తున బాబుతో మేము అందరం అని నినాదాలు చేసి సైకో పోవాలి, సైకిల్ రావాలి అని చెప్పడం చూస్తే ప్రజలు వైసిపి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిలో ఉన్నారనే విషయం తెలుస్తోందన్నారు. చంద్రబాబు నాయుడును జైల్లో పెట్టిన జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్తారన్నారు. ఒక్క ఛాన్స్ అని జగన్ రెడ్డికి ఓటు వేసి ఈ ప్రభుత్వంలో చాలా బాధపడుతున్నామని మహిళలు చెబుతుండడం గర్వంగా ఉందన్నారు. చంద్రబాబు పరిపాలనలో హాయిగా ఉన్నామని,కష్టపడి కూలి పని చేసుకుని 400 సంపాదించుకొని వస్తే రోజు ఖర్చు రూ.600 లు వస్తోందని, అదనంగా రూ.200 లు అప్పు చేయాల్సిన పరిస్థితులు వచ్చాయని ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు.ఇటువంటి దుస్థితి చంద్రబాబు పరిపాలనలో లేదన్నారు.జగన్ రెడ్డి పరిపాలనలో ప్రజలు కష్టపడి సంపాదించిన సొమ్మును ఇంటి పన్నులకు,కరెంట్ బిల్లులకు ఉన్నదంతా కట్టవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.చంద్రబాబు నాయుడుకు ప్రజల ఆశీస్సులు ఉన్నాయని ఆయనకు దేవుడు చల్లగా పెడతాడన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజ్ కుమార్ నియోజకవర్గ మైనార్టీల అధ్యక్షులు జాకీర్ మాజీ మార్కెట్ చైర్మన్ సత్యేంద్ర పట్టణ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్యదర్శి సంటారం కౌన్సిలర్ కౌన్సిలర్ వెలు తదితరులు. పాల్గొన్నారు.

## మునిసిపాలిటీలో కౌన్సిలర్ల సమావేశం



కుప్పం, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి శనివారం న మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ ,మరియు వైస్ చైర్మన్లు మునుస్వామి ,హఫీజ్ అధ్యక్షతన మరియు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది, సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎన్.రెడ్డెప్ప, జిల్లా ఎమ్మెల్సీ శ్రీ భరత్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్ హాజరయ్యారు, సమావేశంలో ప్రధానంగా 66 కోట్ల పనుల గురించి, అదేవిధంగా ప్రతి సచివాల నికి 40 లక్షలు చొప్పున కేటాయించిన నిధులలో కావలసిన పనులకు ఎస్టిమేట్ వేసి పనులను ప్రారంభించాలని కోరారు, అదేవిధంగా ఇప్పటివరకు కుప్పం మున్సిపాలిటీలో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి వార్డు కౌన్సిలర్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు శ్రీ భరత్, అదేవిధంగా ఇంకా మిగతా వార్డులలో జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, అదేవిధంగా మున్సిపల్ అభివృద్ధి కోసం 66 కోట్ల లలో భాగంగా జరిగిన పనులకు కూడా వార్డుల్లో జరిగిన పనులకు కూడా కొంత అమౌంట్ రిలీజ్ అయి కాంట్రాక్ట్ అకౌంట్లో పడింది, అదేవిధంగా మిగతా అన్ని వార్డులలో పనులు కొనసాగుతున్నాయి, కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు అందరు అడ్వైజరీ కమిటీ మెంబర్లు, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారూ.

## అక్రమ అరెస్టుకు నిరసనగా బెంగళూరు చెన్నై రహదారిపై కొవ్వొత్తుల ర్యాలీ

- తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులు సర్పంచ్ సంఘం అధ్యక్షులు కోకో ప్రకాష్ నాయుడు

బంగారుపాళ్యం, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమాష్టకు సందర్భంగా బంగారుపాలెం మండలంలోని బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా రాత్రి 7:20 నిమిషాలకు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులు సర్పంచుల సంఘం అధ్యక్షులు కోకో ప్రకాష్ నాయుడు. తెలుగుదేశం పార్టీ తగ్గువారిపల్లి వైస్ సర్పంచి ఉపాధ్యక్షులు లోకనాథ నాయుడు. జనార్దన్ గౌడ్. సింగల్ విండో అధ్యక్షులు మాజీ హేమచంద్ర నాయుడు. పూతలపట్టు తెలుగుదేశం పార్టీ సెల్ నాయకులు జాకీర్. ఆధ్వర్యంలో తగ్గువారిపల్లి గ్రామంలో మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోకో ప్రకాష్ నాయుడు. లోకనాథ నాయుడు. హేమచంద్ర నాయుడు.మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కేంద్ర ప్రభుత్వము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడము మానుకోవాలని అన్నారు. అలాగే 74 ఏళ్ల వయసు గల వ్యక్తిని. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుని. 45. సంవత్సరాల ప్రతిపక్ష నాయకుడిని అక్రమంగా కేసులు పెట్టి అరెస్ట్ చేయడము ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు.2024. ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకు గెలవడం ఖాయమని అన్నారు. వైయస్సార్ ప్రభుత్వానికి. కేంద్ర ప్రభుత్వానికి.ప్రజలే బుద్ధి చెప్పే కాలము దగ్గర పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 170 గొల్లపల్లి.పెద్దాయన రమణ. మాజీ సర్పంచులు మాజీ చంద్రబాబు నాయుడు అభిమానులు నందమూరి తారక రామారావు అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు మహిళలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మహర్షి రాక్‌ఫోర్డ్ స్కూల్‌ను తనిఖీ చేసిన డిఇఓ విజయేంద్రరావు

బంగారుపాళ్యం, సెప్టెంబర్ 30, మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాల్యం మండలం పాలేరు పంచాయితీ శేషాపురం నందుగల మహర్షి రాక్ఫోర్డ్ స్కూల్ ను శనివారం డీఈఓ విజయేందర్ రావు తనిఖీ చేశారు.పాఠశాల టాయిలెట్లు, ఆటస్థలం,తరగతి గదులు, పాఠశాల రికార్డులను,ఉపాధ్యాయ సిబ్బందిని తనిఖీ చేశారు. పాఠశాలలో వాతావరణం, స్విమ్మింగ్ పూల్ చక్కగా ఉందని పాఠశాల యాజమాన్యం పివీ జయశంకర్ తో సంతృప్తి వ్యక్తపరిచారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో చక్కగా ఉందని విద్యార్థులు డిఇఓ విజయేంద్రరావుకు తెలిపారు. విద్య బోధన చక్కగా ఉందని, బస్సు సౌకర్యాలు టైంకు అందిస్తున్నారని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఆడుకోవడానికి ఆట వస్తువులు, ప్లేయింగ్ గ్రౌండ్ చాలా చక్కగా ఉందని డీఈవో హర్షం వ్యక్తం చేశారు. మంచి అనుభవం కలిగిన టీచర్స్‌చే విద్యా బోధన అందిస్తున్నట్లు యాజమాన్యం పివీ జయశంకర్ డీఈవోకు తెలిపారు.టీచర్స్ కూడా యూనిఫాం కలిగి పాఠశాల క్రమశిక్షణతో మెలుగుతున్నట్లు డీఈఓ విజయేంద్రరావుకు తెలిపారు.

# చంద్రగిరి ఎమ్మెల్యేగా మోహిత్ రెడ్డిని ఆదరించండి

• విజయసాయిరెడ్డి

తిరుపతి రూరల్, సెప్టెంబర్ 30, మనం న్యూస్: చంద్రగిరి ఎమ్మెల్యేగా 2024 ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి శాసనసభకు పంపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలం తణపల్లి రోడ్డులోని రామానాయుడు కల్యాణ మండపంలో శనివారం జరిగిన చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి మోహిత్ ను చూస్తున్నానని, మంచి వ్యక్తిత్వం, పది మందికి సేవచేయాలన్న తపన, ఆపదలో ఆదుకునే గుణం, పెద్దలంటే గౌరవం, పేదల పట్ల ఆప్యాయత వంటి లక్షణాలతో చక్కగా పెరిగారన్నారు. తండ్రికి తగ్గ తనయునిగా రాజకీయాల్లో మంచి పేరు తెచ్చుకుంటారన్న నమ్మకం తనకు ఉందన్నారు. చంద్రగిరి ప్రజలకు ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన సేవలను మరిపించేలా మోహిత్ రెడ్డి సేవా కార్యక్రమాలు చేస్తారన్నారు. మోహిత్ రెడ్డి జీవితాన్ని ప్రజలకు ఉపయోగపడేలా చేయాల్సిన బాధ్యత మాత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం కోసం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పడిన కష్టం తాను కళ్లారా చూశానని, భవిష్యత్తులో కూడా ఆయనకు ఎదురులేని విధంగా పార్టీ క్యాడర్ ను తయారు చేసుకున్నారన్నారు. చంద్రగిరి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పార్టీ పటిష్టతకు తనదైన శైలిలో పనిచేస్తున్నారన్నారు. జగనన్న గ్రుహ సారథులు, సచివాలయ కన్వీనర్లు అందరికీ ఇన్సూరెన్స్ చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంతకుముందు తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షులు నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన సేవలు గుర్తు పెట్టుకుని ఆయన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లడుతూ జగనన్న కుటుంబంతో తనకు ఎంత అనుబంధం ఉందో విజయసాయిరెడ్డి కుటుంబంతో కూడా అంతే అనుబంధం ఉందన్నారు. చివరగా తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో జనం సంతోషంగా జీవనం సాగిస్తున్నారని, చంద్రగిరి నియోజకవర్గంలో తాను ఇప్పటికే ఒక లక్షకు పైగా ఇళ్లకు తిరిగి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించమని కోరుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.





## జగనన్న సురక్ష ప్రారంభం



సోమల, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు పుంగనూరు పట్టణంలోని,రాగానే పల్లె రోడ్డులోని అర్బన్ హెల్త్ సెంటర్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్మన్ అలీం భాష రాష్ట్ర జానపద కళల అకాడమీ చైర్మన్ కొండవీటి నాగభూషణం పీకేఎం ఉడా చైర్మన్ ఎన్ వెంకట్ రెడ్డి యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలతో పాటు అందరికీ ఇంటి వద్దకే మెరుగైన వైద్యం అందించడానికి జగనన్న సురక్ష ను సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటింటికి వెళ్లే వైద్య సిబ్బంది వారి పూర్తి వివరాలు సేకరించి అవసరమైన వాటికి తక్షణమే వైద్య సేవలతో పాటుమందులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ లు,కొండవీటి నాగేంద్ర, లలిత జిల్లా వక్స్ బోర్డ్ చైర్మన్ ఎండి రహంతుల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ శరన్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్స్ మమతా నరసింహులు, కమలమ్మ, రామకృష్ణంరాజు, సాజిదా కో ఆప్షన్ సభ్యులు తుంగ మంజునాథ్, వైసిపి నాయకులుఖాదర్ బాషా, రాజేష్, మహబూబ్ బాషా, సూరి, హేమ, అజీజ్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కురబలకోట మండల నేతగా వాసుదేవరెడ్డి

• వైఎస్సార్ సీపీ కోసం పాటు పడతా



కురబలకోట, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులుగా నార్లపల్లెకి చెందిన కోళ్ల వాసుదేవ రెడ్డి నియమితులయ్యారు. పార్టీకి తొలి నుండి కష్ట పడుతున్నారు. మండల యూత్ ప్రెసిడెంట్ గా ఆతర్వాత జిల్లా సేవాదల్ సభ్యుడిగా మండలంలో క్రియాశీలకంగా పనిచేశారు. ఇతని తల్లి కోళ్ల విమలమ్మను చింతమాకులపల్లె గ్రామ సర్పంచ్ గా గెలిపించుకున్నారు. ఆగ్రామ ఇన్ చార్జిగా తనేమిటో నిరూపించుకున్నారు. పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా తొలిసారిగా మండల స్థాయిలో కీలక పదవి లభించింది. పార్టీ కోసం శాయశక్తులా పనిచేస్తానని ఈ సందర్భంగా కోళ్ల వాసుదేవరెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సారథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీకి సేవలందిస్తానని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళతానని తెలిపారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అతన్ని అభినందించారు.

## రెండవసారి మండల కన్వీనర్‌గా పాలేరు రామచంద్రారెడ్డి



బంగారుపాలెం, సెప్టెంబర్ 30, మనం న్యూస్: వైయస్సార్ ప్రభుత్వం ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా బంగారుపాలి మండలంలోని రెండవసారి మండల కన్వీనర్‌గా పాలేరు రామచంద్రారెడ్డిని ఎన్నుకున్నట్లు అధిష్టానం వర్గం తెలిపారు.ఈ సందర్భంగా శనివారం నన్ను నమ్మి నాకు రెండవసారి మండల కన్వీనర్ నియమించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా పెద్దన పుంగునూరు శాసనసభ్యులు మంత్రి వర్యు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పార్లమెంటు సభ్యులు వెంకట మిధు రెడ్డికి. కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే తన వంతుగా భావిస్తామని అన్నారు. అలాగే త్వరలో రానున్న2024 ఎన్నికల్ల వైయస్సార్ పార్టీని గెలిపించి మరొకసారి జగన్ అన్న వైఎస్ఆర్ నాయకులబాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

• ఎంపీపీ యుగంధర్ రెడ్డి




చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : అధికారులు పారిశుద్ద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం ఎంపీపీ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛతహిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డీవో దేవేంద్రబాబు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరంగా ఉంటాయని అన్నారు. మురికి నీటి కాలవలతో పాటు చెత్తాచెదారాలు నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. తాగునీటి ట్యాంకులను నెలకు రెండు పర్యాయాలు బ్లీచింగ్తో శుభ్రం చేయాలన్నారు. క్లోరినేషన్ గల శుద్ధ జలాన్ని ప్రజలకు సరఫరా అయ్యేలా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పైపులైన్ల లీకేజీలను అరికట్టాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్య ధోరణి విడనాడాలన్నారు. ప్రజలు మెప్పు పొందే విధంగా సేవలు అందించాలన్నారు. అనంతరం ర్యాలీని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి సోమశేఖర్ రెడ్డి స్వచ్ భారత్ ఎంసిఓగిరి బాబు, సర్పంచ్ మనోహర్, పంచాయతీ కార్యదర్శులు సతీష్,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధ్యం!!



నారాయణవనం, సెప్టెంబర్ 30, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించి, అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర ప్రజలకి జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో రాష్ట్ర ప్రజలకి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధ్యంమవుతుందని సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆది మూలం తెలిపారు. శనివారం జరిగిన భీమన చెరువు హెల్త్ సెంటర్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష నిజంగా చాలా అద్భుతమైన ఒక కార్యక్రమమని, దేశంలో ఎవరికి రాని గొప్ప ఆలోచన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష అని పేర్కొన్నారు. జగనన్న పాదయాత్ర చేసినప్పుడు ప్రతి మనిషి కష్టాన్ని విన్నారు , చూశారు వాటిని దూరం చేయడం కోసం నేనున్నానంటూ భరోసా ఇచ్చి ప్రజలలో తిరుగులేని ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు .తండ్రి లాగే ఈ రాష్ట్ర ప్రజలకి మంచి చేయాలని వారి కుటుంబ సభ్యుడిగా ఉంటూ వారి అభివృద్ధికి సహకరించాలని కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి తన కుటుంబ సభ్యులుగా వైఎస్ఆర్ కుటుంబం భావించడం జరిగిందని తెలిపారు. కాబట్టే ఆ రోజు ఎవరికైనా జబ్బు చేస్తే పేదవారు అప్పుల పాలై పోతున్న విషయాన్ని తెలుసుకొని ముఖ్యమంత్రిగా ఆరోగ్య శ్రీ తీసుకొచ్చి పెద్ద ఆపరేషన్లని కూడా కార్పొరేట్ హాస్పిటల్ లో ఫ్రీగా చేయించిన ఘనత రాజశేఖర్ రెడ్డి గారికి దక్కిందని అన్నారు. ఆరోగ్య శ్రీ కింద 3300 జబ్బులకు చికిత్స చేస్తూ, ఒక్క ఆంధ్రప్రదేశ్లోనే కాకుండా పక్కనున్న తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలో గాని ఆరోగ్యశ్రీలో డిక్లేర్ చేసిన హాస్పిటల్స్‌లో ఫ్రీగా కార్పొరేట్ వైద్యం చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి అని కల్పించారు. రాష్ట్రాల్లో 17 మెడికల్ కాలేజీలు కూడా పెట్టడం జరుగుతుంది. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని పెద్ద ఎత్తున వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి ఈ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా మార్చాలని జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ కింద ఏవిధంగా ఆపరేషన్ చేయించాలి, ఆరోగ్యశ్రీ హాస్పిటల్స్ ఏమేమి ఉన్నాయిని, వాటిని ఎలా మీరు వెళ్లి ఆపరేషన్ చేయించుకునే చేసుకోవాలని దానిమీద అవగాహన కల్పించి చాలా పరీక్షలు ఇలా అన్ని రకాల కార్యక్రమాలు చేస్తారని వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి టెస్ట్ చేయడమే కాకుండా ఆరోగ్య సమస్యలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి హెల్త్ క్యాంపు లో చెక్ చేసి ఈరోజు నుంచి ప్రభుత్వం మీకు న్యాయం అయ్యేంతవరకు మీ చేయి పట్టుకొని నడిపిస్తుందని కొనియాడారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ ఎంపీపీ దివాకర్ రెడ్డి మండల కన్వీనర్ సొరకాయలు సర్పంచ్ మురుగేష్ డిసిసి డైరెక్టర్ ఊరప్ప కోనేటి బాబు. మెడికల్ ఆఫీసర్ ధర్షిత్ రాజ్, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, డాక్టర్లు అధికారులు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుడిపై కొడవలితో దాడి



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 30, మనం న్యూస్ : కుటుంబ గొడవల్లో భాగంగా ఆవేశానికి గురైన భార్య కొడవలితో భర్తపై దాడిచేసి గాయపరిచింది. మదనపల్లె మండలం పెంచుపాడు పంచాయతీ కట్టుబావి గొల్లపల్లెకు చెందిన పి.వెంకటరమణ (44) దివ్యాంగుడు. ఈ నేపథ్యంలో ఇంట్లో చిల్లర దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే వెంకటరమణ, ఈయన భార్య మంగమ్మల మధ్య కొద్దిరోజులుగా కు టుంబ గొడవలు జరుగుతున్నాయి. ఇదిలావుండగా శనివారం తాళిబొట్టు విషయమై దంపతుల మ.ద్య గొడవ జరిగింది. అయితే మంగమ్మ మెడలో తాళిబొట్టు లేకపోవడంతో మాటామాటా పెంచుకుని ఘర్షణ పడ్డారు. దీంతో ఆవేశానికి గురైన మంగమ్మ కొడవలితో భర్తపై దాడిచేసి గా యపరిచింది. గాయపడిన అతన్ని స్థానికులు 108 వాహనంలో మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు చెప్పారు.

## క్లస్టర్ ఇంచార్జి కంటా రమేష్ ఆధ్వర్యంలో బాబు కోసం మేము సైతం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 30, మనం న్యూస్: పట్టణం లోని బీపీ అగ్రహారంలో 34వ వార్డులోని 102,103 బూతుల్లో శనివారం బాబుకోసం మేము సైతంకార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జి కంటా రమేష్ ఆధ్వర్యంలో యూనిట్ ఇంచార్జి అర్ముగం, భూత్ ఇంచార్జి మురళి రెడ్డిల సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా కంటా రమేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్ట్ చ్ేయడం సరికాదన్నారు.ఎంతో మంది బిడ్డలకు నైపుణ్య శిక్షణ కేంద్రాలతో శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు ఇప్పించడం నేరమా అని ప్రశ్నించారు. కుటుంబం కన్నా ప్రజలే ముఖ్యం అంటూ పగలు రాత్రి కష్టపడటం అయన చేసిన నేరమా అని ప్రజా సమస్యల కోసం రోడ్డెక్కి ప్రభుత్వాన్ని నిలదీయడం అపరాధమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివా రెడ్డి, వెంకటరమణారెడ్డి, నాయుడమ్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా మోత మోగింది

తిరుపతి రూరల్, సెప్టెంబర్ 30, మనం న్యూస్: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ పిలుపు మేరకు చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ మోత మోగిద్దాం కార్యక్రమాన్ని తిరుపతి రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు రామానుజ పల్లి కూడలిలో శనివారం సాయంత్రం విజిల్స్ వేసి చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు.చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ మోత మోగిద్దాం కార్యక్రమాన్ని తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు చంద్రబాబుకు మద్దతుగా శనివారం రాత్రి 7 గంటల నుండి 5 నిమిషాల పాటు విజిల్స్ మోగిస్తూ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి,పెరుగు భాస్కర్ రెడ్డి,కత్తి సుధాకర్, శ్రీధర్ నాయుడు,విప్పర్ల లోకేష్ నాయుడు, దామినేటి నాగరాజు, వెంకటేష్, మునిశేఖర్, చంద్రశేఖర్, సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షణను సద్వినియోగం చేసుకోండి



రామచంద్రాపురం, సెప్టెంబర్ 30, మనం న్యూస్: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. శనివారం నెత్తకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ముందస్తు పరీక్షలు చేసుకోవడం వలన వ్యాధి నివారణ సాధ్యపడుతుందన్నారు. ఈ క్రమంలోనే గ్రామస్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ చిన్న వెంకటేశ్వర్లు, ఎంఈఓ జయవేలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భార్యపై భర్త దాడి

మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 30, మనం న్యూస్ : భార్యపై భర్త దాడికి పాల్పడ్డ సంఘటన శనివారం సాయంత్రం మదనపల్లి మండలంలో జరిగింది. ఘటనపై బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం వలసపల్లి పంచాయతీ ఎర్రబొల్లికి చెందిన శేఖర్ తన భార్య సుబ్బలక్ష్మి (38)ని రోకలబడితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. భార్య కూలి పనులకు వెళ్లడం లేదని ఆగ్రహంతో ఈ దాడి చేసినట్లు బాధితురాలిని మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రథమ చికిత్స అనంతరం ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈవీఎం గోడౌన్‌లను తనిఖీ చేసిన కలెక్టర్



కర్నూలు సెప్టెంబర్ 30, మనం న్యూస్: ఓటింగ్ యంత్రాలను గోడౌన్స్‌లో పకడ్బందీగా భద్రపరచాలని జిల్లా ఎన్నికల అధికారి మ రియు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదే శించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని ఈ.వి.ఎమ్ గోడౌన్స్‌నుజిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎన్నిక ల అధికారి మరియు కలెక్టర్ మాట్లాడుతూ యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజ ర్స్ (ఏటిపి) ఆఫ్ ఈవీఎంలో భాగంగా బెల్ కంపెనీ నుంచి వచ్చిన 5 మంది ఇంజనీర్లు వి వి ప్యాట్స్ ను పరిశీలించడం జరిగిందన్నారు. ఆదివారం జిల్లాకు 7020 బ్యాలెట్ యూనిట్లు, 5460 కంట్రోల్ యూ నిట్లు రానున్నాయని, వచ్చిన ఓటింగ్ యంత్రాలను పకడ్బందీగా భ ద్రపరచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సం దర్భంగా భద్రతాపరంగా తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవీఎంల (ఫస్ట్ లెవెల్ చెకప్) నోడల్ అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరు లు పాల్గొన్నారు.

## మోత మోగిద్దాం విజయవంతం



దేవనకొండ సెప్టెంబర్ 30, మనం న్యూస్ : మన మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆలూరు ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ గారి ఆదేశాల మేరకు దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామ లో తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు ఏడు గంటల నుండి ఏడు గంటల ఐదు నిమిషాల వరకు మోత మోగిద్దాం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న రాముడు, లతీఫ్. కొలంట్ల తిమ్మప్ప, వద్దే తిమ్మప్ప, ఆంజనేయులు, లక్ష్మన్న, కౌలు, మహేష్, నాగేంద్ర, సతీష్, లోకన్నా, శ్రీరాములు, రామయ్య, వెంకన్న, శాంతి గిరిపోగు, రాజశేఖర్ గిరిపోగు,మంచాల తిమ్మప్ప, జాన్సన్ బాబు, నాగప్ప, ధోని రమేష్, సునంద, గిరిపోగు బజారి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## చంద్రబాబుకు మద్దతుగా మోత మోగింది




తిరుపతి రూరల్, సెప్టెంబర్ 30, మనం న్యూస్: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ పిలుపు మేరకు చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ మోత మోగిద్దాం కార్యక్రమాన్ని తిరుపతి రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు రామానుజ పల్లి కూడలిలో శనివారం సాయంత్రం విజిల్స్ వేసి చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ మోత మోగిద్దాం కార్యక్రమాన్ని తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు చంద్రబాబుకు మద్దతుగా శనివారం రాత్రి 7 గంటల నుండి 5 నిమిషాల పాటు విజిల్స్ మోగిస్తూ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి, పెరుగు భాస్కర్ రెడ్డి,కత్తి సుధాకర్, శ్రీధర్ నాయుడు, విప్పర్ల లోకేష్ నాయుడు, దామినేటి నాగరాజు, వెంకటేష్, మునిశేఖర్, చంద్రశేఖర్, సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 2047 సంవత్సరానికల్లా అభివృద్ధి చెందిన దేశంగా మార్చండి

- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ





కర్నూలు, సెప్టెంబర్ 30, మనం న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత దేశ ప్రజలను ఉద్దేశించి ఢిల్లీ ప్రగతి మైదానం భారత మండపం నుండి మాట్లాడుతూ 2047 సంవత్సరానికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం ఢిల్లీ ప్రగతి మైదాన్ భారత మండపంలో దేశంలోని వివిధ ప్రదేశాల నుండి వచ్చిన అధికారులు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల మధ్య సంకల్ప సప్త కార్యక్రమం ను ప్రారంభించారు అక్టోబర్ 3 నుండి 9 వరకు జరుగు విధంగా కార్యక్రమాన్ని రూపొందించినారు. మొదటగా ప్రధాన మంత్రి దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు చేసిన వివిధ ప్రజా ఉపయోగకర విషయాల స్టాళ్లను పరిశీలించి వారితో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. తరువాత జమ్ము కాశ్మీర్, ఉత్తర ప్రదేశ్ మరియ మేఘాలయకు చెందిన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారిని ఆ ప్రదేశంలో చేయవలసిన అభివృద్ధి పనులు గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. వారు చేస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి భారత్ మండపంలో ఉన్న నీతి ఆయోగ్ అధికారులు, దేశం నలుమూల నుండి వచ్చిన అధికార మరియు ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడు మనమున్న భారత మండపంలో కొన్ని రోజుల కిందట ప్రపంచంలోని దేశాధినేతలు ఎ20 సదస్సు ద్వారా ప్రపంచాన్ని అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించడం జరిగింది. ఇప్పుడు అదే ప్రదేశంలో మన భారతదేశాన్ని అభివృద్ధి చేయడానికి కావలసిన వనరులు, అవసరాలు మెదలగు వాటిని గుర్తించి మనము మన దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. భారతదేశంలో ఉన్న ముఖ్య ప్రదేశాలు ఢిల్లీ , ముంబాయి , హైదరాబాదు , కలకత్తా, చెన్నై మొదలగు ప్రదేశాలు అభివృద్ధి చెందిన అంత మాత్రాన భారతదేశ అభివృద్ధి చెందినట్లు కాదని , భారత దేశంలోని ప్రతి గ్రామము , గ్రామంలో ఉన్న అందరూ అభివృద్ధి చెందినప్పుడే భారత దేశము అభివృద్ధి చెందినట్లు అని తెలిపారు. కావున మీరు భారతదేశాన్ని అభివృద్ధి చేయడానికి కావలసిన చర్యలను చేపట్టాలని కోరారు. అందుకుగాను మీరందరూ ప్రతి గ్రామంలో కావలసిన అవసరాలు గుర్తించాలి గుర్తించిన పిమ్మట అందులో ఉన్న లోటుపాట్లను గ్రహించి వాటిని సరిచేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని తద్వారా గ్రామం అభివృద్ధిచెందుతుంది, బ్లాక్ అభివృద్ధి చెందుతుంది, ఆ విధంగా దేశము అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దేశంలో ఉన్న అన్ని డిపార్ట్మెంట్లు వెనుకబడ్డ 100 బ్లాకులను ఎన్నుకొని వాటిలోని ప్రతి గ్రామానికి కావలసిన అవసరాలు గుర్తించాలి. గుర్తించిన అవసరాలను ప్రభుత్వం ద్వారా, స్వచ్ఛంద సంస్థల ద్వారా మరియ విదేశాల్లో ఉన్న భారతీయుల ద్వారా ఆ గ్రామ అభివృద్ధికి వారందరినీ భాగస్వాములు చేసి గ్రామంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు .ఈ విషయంలో ప్రతి గ్రామము వేరే గ్రామంతో పోటీపడాలి, ప్రతి బ్లాక్ మరొక బ్లాక్ తో పోటీపడి అభివృద్ధి దిశగా పయనించాలని సూచించారు. గుజరాత్ రాష్ట్రంలో కచ్ ప్రాంతంలో భూకంపం వచ్చిన తరువాత ఆ ప్రదేశాన్ని అభివృద్ధి చేయటానికి చాలా కష్టపడామని తెలిపారు. ఆ జిల్లాలో సేవలందించడానికి అధికారులను నియమించామంటే దానికి అధికారులు ఎంతో సంతోషించేవారు. ఎందుకంటే అక్కడ పనిచేసిన తర్వాత వారికి అంతకంటే ముఖ్యమైన ప్రదేశంలో పని చేసే అవకాశం వస్తుందని సంతోషపడేవారు. అంటే కష్టతరమైన మరియు అవసరమైన చోట సేవలు అందించడం అనేది ముఖ్యం అని తెలిపారు. ఈ విధంగా గ్రామాలను పోటీపడి అభివృద్ధి చేయగలిగితే 140 కోట్ల భారత దేశ ప్రజలు అభివృద్ధి చెందుతారని ఆ విధంగా మనమందరము కష్టపడి పని చేయాలని, అందుకు దేశ ప్రజలు సహకరించవలసిందిగా కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన గారు మరియు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు అన్యాయం : టిజి భరత్

- దున్నపోతులతో నిరసన తెలిపిన టిడిపి నేతలు



కర్నూలు సెప్టెంబర్ 30, మనం న్యూస్: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అన్యాయమని కర్నూల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జీ టిజి భరత్ అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టి.జి భరత్ ఆధ్వర్యంలో నగరంలోని ధర్నా చౌక్ లో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం నిరాహార దీక్ష శిబిరానికి దున్నపోతులను తీసుకువచ్చి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. దీక్షలో 43, 44, 45, 46, 47, 48 వార్డులనేతలు, బిసిసెల్, క్రిస్టియన్ సెల్, మహిళా విభాగం, విభిన్న ప్రతిభావంతుల విభాగం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ చంద్రబాబును ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. తాము శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ దీక్ష శిబిరానికి చంద్రబాబు నాయుడు జూనియర్ ఎం.ఎస్ నాయుడు వచ్చి సంఘీభావం తెలిపారు. అమెరికా నుండి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు. ప్రజలందరూ ఆలోచించి ఎన్నికల సమయంలో సరైన నాయకుడిని ఎన్నుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. అనంతరం కళాకారులు ప్రభుత్వం వ్యవహరిస్తున్నతీరు చంద్రబాబు అక్రమ అరెస్టుపై నాటకం వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాగరాజు యాదవ్, ఎస్. వలి, పాల్ రాజ్, మన్సూర్ ఆలీఖాన్, సంజీవలక్ష్మి, రాజశేఖర్ రెడ్డి, సుంకన్న, రాజ్యలక్ష్మి, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మోత మోగిద్దాం : బలరాంగౌడ్



వెల్దుర్తి, సెప్టెంబర్ 30, మనంన్యూస్: నిరసనంగా శనివారం టీడీపీ పత్తికొండ ఇంచార్జ్ శ్యాం బాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బలరాం గౌడ్ ఆధ్వర్యంలో శనివారం వెల్దుర్తి పట్టణంలోనీ స్థానిక పాత బస్టాండ్ నందు తెలుగుదేశం పార్టీ శ్రేణులు మోత మోగిద్దాం నిరసన కార్యక్రమం చేపట్టారు. విజిల్స్ వేస్తూ, చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి,పత్తికొండ నియోజకవర్గం తెదేపా ఇన్చార్జి కేఈ శ్యాం బాబు నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేస్తూ ఈ నినాదాలు జగన్మోహన్ రెడ్డికి వినిపించాలి అని తెలుగు తల్లి విగ్రహం వద్ద భారీ ఎత్తున టిడిపి శ్రేణులు నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్ రెడ్డి,టిడిపి యువ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, రామలకోట మాజీ సర్పంచ్ ఆచారి, టిడిపి ప్రధాన కార్యదర్శి రామచంద్రుడు నాయుడు, బొమ్మన శేఖర్ రెడ్డి, బజారి, మోష, వీరభద్రుడు, సిద్ధన గట్టు చంద్రుడు,సురా ఆంజనేయులు, రాంబాబు, రాఘవేంద్ర గౌడ్, ప్రసాద్, మహేష్తదితరులు పాల్గొన్నారు.

## కుంకనూరులో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు సందర్శించిన యంపిపి



దేవనకొండ సెప్టెంబర్ 30, మనం న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ కుంకనూరు గ్రామంలోగల ఎం.పి.పి స్కూల్ నందు మండల అభివృద్ధి అధికారి ఇద్రుష్ బాషా గారు,మండల వైద్యాధికారి డాక్టర్ విజయభాస్కర్ ప్రారంభిచడమైనది. ఈ వైద్య శిబిరంలో జనరల్ కేసులు చూడడానికి పీహెచ్ సి వైద్యులు డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ అతావుల్లా, కర్నూల్ నుండి గర్భవతులకు,బాలింతలకు గైనిక్ డాక్టర్ పుష్పలత మేడం, చిన్నపిల్లలకు చూడడానికి డాక్టర్ వీర రత్నాకర్ రెడ్డి, ముసలి వారికి మరియు కంటి సంబంధమైన జబ్బులు, శుక్లములు చూడడానికి డాక్టర్లు వచ్చి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, అద్దాలు ఇవ్వడమైనది.ఈ వైద్యశిబిరాన్ని మండల ప్రజాపరిషత్ ప్రెసిడెంట్ డి.లక్ష్మీదేవి భర్త డి.లుముంబా విజిట్ చేసి, ఇది మంచి కార్యక్రమం అనిమండల ప్రజలందరూ జగనన్న ప్రవేశ పెట్టిన ఈ వైద్య శిబిరాల్లో పాల్గొని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, యం. పి.హెచ్. ఓ.రంగస్వామి, కుంకనూరు సెక్రటరీ మద్దిలేటి, సూపర్వైజర్లు శ్రీధర్, హనుమంతమ్మ, పద్మావతి, ఏ.యన్.ఎంలు, యం.ఎల్.హెచ్.పి.లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా

- మోత మోగిద్దాం కార్యక్రమం

ప్యాపిలి సెప్టెంబర్ 30, మనం న్యూస్ : చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనంగా ప్యాపిలి పట్టణంలో మోత మోగిద్దాం కార్యక్రమం శనివారం టీడీపీ నాయకులు రాత్రి 7గంటల నుంచి 5నిమిషాల పాటు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. గిన్నెలు మోగిస్తూ, విజిల్స్ వేస్తూ, బైక్ హారన్ కొడుతూ ఏదో ఒక రూపంలో సౌండ్ చేసి మోత మోగించాలని టీడీపీ పిలుపునిచ్చింది. లోకేష్, బ్రాహ్మణి పిలుపు మేరకు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా.. జగన్కు వినపడేలా నిరసన గళం వినిపించారు . ఈ కార్యక్రమం లో బూశెట్టి చిన్న సుంకయ్య, గండికోట రామసుబ్బయ్య, పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గొల్ల రామ్మోహన్ యాదవ్, నడిగడ్డ నాగేంద్ర గండికోట పెద్ద రామాంజనేయులు, కొంగనపల్లి మధు, ప్రిన్సిపాల్ మధు, రామచంద్రుడు, చల్ల వీర, ఖాజా పీరా, మౌలాలి రెడ్డి, మల్లి, చల్లా అనుదీప్, హర్ష, ఎస్కే వలి పూజారి శివకిశోర్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



వెల్దుర్తి, సెప్టెంబర్ 30, మనం న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా ప్రారంభరోజు వెల్దుర్తి -1 హెల్త్ క్లినిక్ పరిధిలోనిప్రజలకు స్థానిక బాలుర హైస్కూల్లో శనివారం నిర్వహించిన హెల్త్ క్యాంపు ఎంపీడీఓ శ్రీనివాసరావ్ ఆధ్వర్యంలో విజయవంతమైంది.రామళ్లకోట, గోవర్ధనగిరి పీహెచ్సీవైద్యాధికారులు డాక్టర్ ప్రతిభ,నవీన్ కుమార్, ఇరువురు స్పెషలిస్టులు డాక్టర్ పవన్ తేజ,వెంకటేశ్ నాయక్, ఎమ్ఎల్హెచ్పీలు, ఏఎన్ఎమ్లు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు హెల్త్ క్యాంపుకు వచ్చిన 415 మందికి ఆరోగ్య పరీక్షలు చేసి, తగు చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి వైద్యనిపుణులు డాక్టర్ కవిత 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, కంటి వెలుగు పథకం క్రిందఆతిథులచే 35మందికి కంటి అద్దాలు ఇప్పించారు. మరో 35 మందికి అవసరంగుర్తించామని, మిగిలిన వారికి శస్త్ర చికిత్స అవసరమున్నది గుర్తించి చికిత్స అందించే చర్యలుచేపట్టామన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహారంస్టాల్ అందరినీ ఆకర్షించింది. ఆరోగ్య సేవలందుకున్న పేదలు, మధ్య తరగతి ప్రజలు హెల్త్‌క్యాంప్ నిర్వహణ పట్ల ఆనందం వ్యక్తం చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్నిమండల ప్రత్యేకాధికారి ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఈడీశ్రీనివాసకుమార్, తహసీల్దార్ శివరాముడు, జెడ్పీటీసీ దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజ, పట్టణ కన్వీనర్ వెంకట్నాయుడు,నాయలు ఆరిఫ్, దేవరాజు తదితరులు హెల్త్ క్యాంపును పరిశీలించారు.

## బాబుకు తోడుగా గిరిజన మహిళల రిలే నిరాహారదీక్షలు



పత్తికొండ సెప్టెంబర్ 30, మనం న్యూస్: పత్తి కొండని యోజకవర్గ ఇంచార్జి కేఈ. శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం చంద్రబాబుకు తోడుగా మేము సైతం అంటూ గిరిజన మ హిళలు18వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు తెలుగుదేశంపార్టీ జాతీయఅధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడును వైయస్ జగన్మోహన్ రెడ్డి అక్రమ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిం చడాన్ని ఖండిస్తూ బాబుకి తోడుగా ఒక్క నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలో 18 వరోజు కర్నూల్ రోడ్డు నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా వచ్చి నాలుగు స్తంభాల కూడలిలో ఉన్న మహాత్మా గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి దీక్షశిబిరంలో నిరాహార దీక్షలు చేపట్టారు దీక్షలో కూర్చున్న గిరిజన మహిళలకు టిడిపి నాయకులు సాంబ శివారెడ్డి,ప్రమోద్ కుమార్ రెడ్డి,ముత్యాలతిరుపాల్, మనోహర్ చౌదరిలు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాలరాసి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ రాజారెడ్డి రాజ్యాంగం అమలు చే స్తున్నారని వైఎస్ రాజారెడ్డి రాజ్యంగం నుంచి ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలని గిరిజన మహిళలు కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సోమ్లానా యక్, లక్ష్మీనారాయణ చౌదరి, ఉచ్చురప్ప, సురేంద్ర,కడవల సు ధాకర్, రవీంద్రానాయక్, చక్రీ నాయక్, క్రిష్ణ నాయక్, శీను నాయక్, నాగన్న నాయక్, వెంకటప్పనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పశు సంపద ఉత్పత్తులను గణనీయంగా పెంచండి

- జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి




నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 30. మనం న్యూస్: పశుసంపద ఉత్పత్తులను గణనీయంగా పెంచి పాడి రైతులందరూ వ్యాపారవేత్తలుగా రాణించాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ - ఔత్సాహిక రైతులు, నిరుద్యోగులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిఎఐబి చైర్మన్ వి.భరత్ కుమార్ రెడ్డి, ఏపీ షీప్ ఫెడ్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.రవీంద్ర, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ లైవ్ స్టాక్ మిషన్ నిధులతో పశుసంవర్ధక శాఖ ద్వారా గొర్రెలు, మేకల పెంపకం, కోళ్ల పెంపకం ఇతర పశుసంపద పెంపుదలలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించి పాడి రైతులందరూ పాడి ఉత్పత్తులను గణనీయంగా పెంచుకోవాలన్నారు. మాంసకృతుల వినియోగం వాటి ప్రాముఖ్యతను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని రైతులను సూచించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయంగా వ్యవసాయేతర పంట ఉత్పత్తులపై మొగ్గు చూపి పాడి, పశు సంపద రంగంలో రాణించాలన్నారు. ఇందుకు అవసరమైన సూచనలు, సలహాలను పశుసంవర్ధక శాఖ అధికారుల నుండి తీసుకోవాలన్నారు. జాతీయ లైవ్ స్టాక్ మిషన్ అవగాహన సదస్సులో పశు సంపద పెంపకంలోని అన్ని అంశాలపై సంపూర్ణ అవగాహన పొంది వ్యవసాయేతర రంగంలో కూడా నంద్యాల జిల్లా ముందంజలో ఉండేలా కృషి చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ఏపీ షీప్ ఫెడ్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా గొర్రెలు మేకల పెంపకం దారులు ఏ విధంగా లబ్ధి పొందాలో క్షుణ్ణంగా అవగాహన కల్పించడంతోపాటు అసంఘటితంగా ఉన్న పశుసంవర్ధక రంగాన్ని వ్యవస్థీకృత రంగంలోకి తీసుకొచ్చి పాలు, గుడ్లు మాంస ఉత్పత్తులను పెంచి వాటికి సరైన మార్కెటింగ్ సౌకర్యాలు ఏ విధంగా కల్పించాలి తదితర అంశాలపై వివరించారు.



## వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం

- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



మంత్రాలయం, సెప్టెంబర్ 30, ( మనం న్యూస్ ) : వైకాపా ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తిక్క రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు 20వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు చంద్రబాబు నాయుడుకు మద్దతుగా మేము సైతం అంటూ మంత్రాలయంలో నియోజకవర్గం లోని యాదవుల సోదరులు భారీగా తరలివచ్చి సామూహిక రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అంతకుముందు మంత్రాలయంలో ఉన్న యాదవుల కుల దైవం శ్రీకృష్ణునికి పూలమాలలు వేశారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని చేస్తానని చెప్పి అదే మద్యం అమ్మకానికి 25 వేల కోట్ల రూపాయలు అప్పు చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కింది అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పిందొకటి ఇప్పుడు చేస్తున్నది ఒకటే అన్నారు. ముఖ్యంగా రైతులకు 9 గంటల కరెంటు ఇస్తానని చెప్పి, మూడు గంటలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు . 9సార్లు విద్యుత్ బిల్లును పెంచిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. తెలుగుదేశం హయాంలో 100 నుంచి 200 లోపు విద్యుత్ బిల్లు వస్తే, అదే వైకాపా ప్రభుత్వంలో 500 నుంచి 1500కు తక్కువ రాదని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏ రంగంలో కూడా అభివృద్ధి చెందలేదన్నారు. ప్రజలు ఒకసారి ఆలోచించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయాలని, మంత్రాలయం ఎమ్మెల్యేగా తిక్కా రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం దీక్షలో కూర్చున్న కార్యకర్తలకు తిక్కారెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పన్నగా వెంకటేష్ స్వామి, జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి పన్నగా నాగషేన్, బూదూరు మల్లికార్జున్ రెడ్డి, కౌతల మండల నాయకులు అడివప్ప గౌడ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు హండే హనుమంతు, అశోక్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ విజయరామిరెడ్డి, నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనిషి జీవితంలో వృద్ధాప్యం ఎవరికీ శాపంగా మారకూడదు

- ప్రతి ఒక్కరూ వృద్ధులను గౌరవించడం అలవాటు చేసుకోవాలి
- ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా నిరుపేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేసిన సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ



కర్నూలు సెప్టెంబర్ 30 మనం న్యూస్: మనిషి జీవితంలో ఎవరికి వృద్ధాప్యం శాపంగా మారకూడదని, ప్రతి ఒక్కరు వృద్ధులను గౌరవించడం అలవాటు చేసుకోవాలని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని గాయత్రి ఎస్టేట్లో ఉన్న శ్రీ గురుదత్త పాలీ క్లినిక్‌లో అక్టోబర్ ఒకటవ తేదీ జరగనున్న ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా నిరుపేద వృద్ధ మహిళలు సంతోషంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఆయన చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి అక్టోబర్ ఒకటవ తేదీని ప్రపంచ వృద్ధుల దినోత్సవం గా ప్రకటించిందని వివరించారు. మనిషి జీవితంలో బాల్యం, యవ్వనం,కౌమార్యం, వృద్ధాప్యమని నాలుగు దశలు ఉంటాయని, అయితే వృద్ధాప్యం దశ మాత్రం కొందరికి శాపంగా మారుతుందని చెప్పారు. వృద్ధాప్యంలో వృద్ధులకు మానసిక శారీరక సమస్యలు వచ్చే అవకాశం ఉందని, బి.పి షుగర్, కీళ్ల నొప్పులు, న్యూరోలాజికల్ లాంటి అనేక ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆందోళనలో ఉన్న వృద్ధులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో వృద్ధులకు చాలా గౌరవం ఉండేదని, ప్రస్తుతం ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో వృద్ధులు వృద్ధాప్యంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. వృద్ధాప్యంలో నిరాదరణకు గురైన వారిని చేరదీసి ఆదరించేందుకు వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేస్తున్నారని, అందులో ఉన్నప్పటికీ కుటుంబంలో కలిసి ఉన్నంత ఆనందం వారికి ఉండదని చెప్పారు. చాలామంది వృద్ధులు తమ సంపాదన మొత్తాన్ని తమ పిల్లల పేర రాసి ఇచ్చి తమ వద్ద ఏమీ లేక వృద్ధాప్యంలోతీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. వృద్ధాప్యంలో ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఎదురు కాకుండా ప్రతి ఒక్కరు తమ వద్ద ఆర్థిక వనరులు ఉండేలా చూసుకోవాలని సూచించారు .అక్టోబర్ ఒకటో తేదీ ప్రపంచ వృద్ధాప్య వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులందరూ సంతోషంగా ఉండాలన్న ఉద్దేశంతోనే నిరుపేద బుద్ధ మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్నానని తెలిపారు. నిరుపేద వృద్ధులకు సహాయం చేసేందుకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ శంకర శర్మ స్పష్టం చేశారు.



# మోత మోగిద్దాం సక్సెస్

అమరావతి, సెప్టెంబర్ 30 (మనం న్యూస్): టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ



నేపథ్యంలో టీడీపీ వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టింది. చంద్రబాబుకు మద్దతుగా శనివారం రాత్రి 7గంటల నుంచి రాత్రి 7.05 గంటల వరకు ఐదు నిమిషాల పాటు ప్రజలంతా సీఎం జగన్‌కు వినిపించేలా ఏదో ఒక రకంగా మోత మోగించాలని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, నారా బ్రాహ్మణి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన టీడీపీ శ్రేణులు చంద్రబాబు మద్దతు దారులు మోత మోగించారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలు, నగరాలు, మండల కేంద్రాల్లో ప్రజలు రోడ్లపైకి వచ్చారు. పళ్లాలు, డప్పులు, ఈలలు, హారన్ల శబ్దాలతో మోత మోగించారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లోనూ చంద్రబాబుకు సంఘీభావంగా ప్రజలు 'మోత మోగిద్దాం' కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత కాలమానం ప్రకారం వివిధ దేశాల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. నిరసన తెలిపిన వీడియోలను పలువురు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఢిల్లీలో నారా లోకేశ్, ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, రఘురామకృష్ణరాజు, రామ్మోహన్ నాయుడు గంట కొట్టి, ప్లేటు మోగించారు. రాజమహేంద్రవరంలో నారా బ్రాహ్మణి, చిన రాజప్ప తదితరులు విజిల్ వేసి, డప్పు కొట్టారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నక్కా ఆనందబాబు తదితరులు మోతమోగిద్దాం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణాలోనూ మోత మోగింది

- చంద్రబాబుకు సంఘీభావం తెలంగాణలో మద్దతు
- రకాలుగా శబ్దాలుతో చంద్రబాబుకు మద్దతు ప్రకటించారు
- టీడీపీ చేపట్టిన 'మోత మోగిద్దాం' కార్యక్రమానికి విశేష స్పందన



హైదరాబాద్, సెప్టెంబర్ 30 (మనం న్యూస్): టీడీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా టీడీపీ చేపట్టిన 'మోత మోగిద్దాం' కార్య క్రమానికి విశేష స్పందన వచ్చింది. తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు, ప్రజలు వివిధ రకా లుగా శబ్దాలు చేసి చంద్రబాబుకు మద్దతు ప్రకటించారు. శనివారం రాత్రి 7గంటల నుంచి రాత్రి 7.05 గంటల వరకు ఐదు నిమి షాల పాటు మోత మోగిం చారు. బేగంపేటలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ఆధ్వర్యంలో మోత మోగిద్దాం కార్యక్రాన్ని చేపట్టారు. ఆయన నివాసం వద్ద డప్పు కొట్టి నిరసన వ్యక్తం చేశారు. మియపూర్‌లోని ఎస్ఆర్ ఎస్టేట్స్‌లో చంద్రబాబు అభిమానులు మోత మోగించారు. తెలంగాణ కమ్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొవ్వ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున చంద్రబాబు అభి మానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చంద్రబాబు అరెస్టుకు నిరసనగా శబ్దాలు చేశారు. ప్రతి ఒక్కరూ నడుస్తూ విజి ల్స్ వేస్తూ, కొందరు బైకులపై హారన్ కోడుతూ మద్దతు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని మోతీనగర్, రాజీవ్ నగర్, కల్యా ణ్‌నగర్ కాలనీవాసులు డప్పు కొట్టి నిరసన వ్యక్తం చేశారు. కొవ్వొ త్తులతో మౌన ప్రదర్శన నిర్వహించారు. శాంతియుతంగా సుమా రుగా 1000 మందికి పైగా మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిం చారు. కూకట్పల్లిలోని సర్దార్ పటేల్ నగర్, రమ్యా గ్రౌండ్, హెచ్ఎంటీ హిల్స్‌లోనూ మోత మోగించారు.

# విశ్వ హిందూ పరిషత్ - భజరంగ్ దళ్ శౌర్య జాగరణ యాత్ర ప్రారంభం

కర్నూలు సెప్టెంబర్ 30, మనం న్యూస్: విశ్వ హిందూ పరిషత్ షష్ట్యబ్ది మహోత్సవాల సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కేంద్రం సమితి నిర్ణయినుసారం దేశవ్యాప్తంగా విశ్వ హిందూ పరిషత్ లోని యువ విభాగం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈరోజు అనగా 30 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 14 వరకు కర్నూలు జిల్లా కేంద్రం లోని పాతనగరం లోని జమ్మిచెట్టు వద్దగల శ్రీ లలితపీఠం. వద్ద విశ్వ హిందూ పరిషత్ నాయకులు మరియూ పీఠం వ్యవస్థాపకులు శ్రీ మేడా సుబ్రహ్మణ్యం(సుబ్బి స్వామి) ఆశీః ప్రసంగం చేస్తూ విశ్వ హిందూ పరిషత్ - బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జరిగే ఈ శౌర్య జాగరణ యాత్ర దిగ్విజయంగా జరగాలని దేశంలో ధర్మం, దేశంకోసం పనిచేసే విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందించారు.కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ మాట్లాడుతూ విశ్వ హిందూ పరిషత్ - బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జరిగే ఈ యాత్ర ద్వారా ప్రపంచంలోనే అత్యధిక యువతకలిగిన భారతదేశంలోని యువత దేశం సనాతన ధర్మం, సంస్కృతీ సంప్రదాయాలను నేర్పడం, చెడు వ్యసనాలు వంటి వాటి నుండి విముక్తి పొందాలని దేశంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.నగర అధ్యక్షులు టీ.సీమద్దిలేటి మాట్లాడుతూ జిల్లాలో ప్రారంభమైన ఈ రథయాత్ర లో బజరంగ్ దళ్ కార్యకర్తలు అన్నివేళలా రథాన్ని కంటికి రెప్పలా కాపాడాలని ఎటువంటి వివాదాలు లేకుండా రథయాత్రను దిగ్విజయంగా పూర్తిచేయాలని హితవు పలికారు రాష్ట్ర ధర్మప్రసార్ రాష్ట్ర కన్వీనర్ ఏవీ ప్రసాద్ మాట్లాడుతూ బజరంగ్ దళ్ అంటే దేశం ప్రజల్లో చాలా అపోహలు ఉన్నాయని సేవా సురక్షా సంస్కార్ ధ్యేయవాక్యంతో పనిచేస్తున్నదని హిందూ సమాజంలో హిందూ మానబిందువులపై జరిగే దాడిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి పనిచేస్తున్నదని,రక్తదానం,లౌజిహాద్, గోరక్షా,వంటి ఎన్నో మంచి కార్యక్రమాలను చేస్తున్న దాని తెలియచేశారు. అనంతరం నాయకులందరూ కాషాయ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శౌర్య జాగరణ యాత్ర నిధి ప్రముఖ్ నీలి నరసింహ, శౌర్య జాగరణ యాత్ర స్వాగత సమితి కార్యదర్శి మాళిగి భానుప్రకాష్ యాత్రాప్రముఖ్ మీనుగ రాజేష్, సహ యాత్ర ప్రముఖ్ సాయిరామ్ రథప్రముఖ్ గోవిందరాజులు, బౌద్ధిక్ ప్రముఖ్ శివ ప్రసాద్,రోజువారి యాత్ర ప్రముఖ్ ఈపూరి నాగరాజు, సహసురక్షా ప్రముఖ్ నాగరాజు, కార్యక్రమ ప్రముఖ్ బగీరథ, యాత్ర ప్రసార ప్రచార ప్రముఖ్ రామకృష్ణ, ప్రఖండ ఉపాధ్యక్షులు రామకృష్ణ, సహకార్యదర్శి సునీల్, హరి, శేఖర్, జే.పీ.సింగ్, బాబూరావు, సంజీవుడు, రంగస్వామి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 9 వరకు పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియ



- జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు

కర్నూలు, సెప్టెంబరు 30, మనం న్యూస్: సవరించిన ప్రత్యేక సమ్మరీ రివిజన్ - 2024లో భాగంగా అక్టోబర్ 9 వ తేదీ వరకు పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియను నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్‌రావు రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా రెవెన్యూ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియ సెప్టెంబర్ 29 వ తేదీ వరకు మాత్రమే ఉండేదని, ప్రస్తుతం ఈ ప్రక్రియను అక్టోబరు 9వ తేది వరకు పొడిగిస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందన్నారు.. అలాగే ముసాయిదా ఓటర్ల జాబితాను అక్టోబర్ 17 వ తేదీకి బదులుగా అక్టోబర్ 27న ప్రచురించడం జరుగుతుందన్నారు. అలాగే క్లెమ్‌లు, అభ్యంతరాలను అక్టోబర్ 27 వ తేదీ నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు ఫైల్ చేయవచ్చని తెలిపారు. ఫైల్ చేసిన క్లెయిములు, అభ్యంతరాలను డిసెంబర్ 26 వ తేదీ లోపల పరిష్కరించడం జరుగుతుందన్నారు. 2024వ సంవత్సరం జనవరి 5వ తేది నాటికి ఓటర్ల జాబితా తుది ప్రచురణ జరుగుతుందని రాజకీయ పార్టీ ప్రతినిధులకు జిల్లా రెవెన్యూ అధికారి వివరించారు. సమావేశంలో బిఎస్పి జిల్లా ఇంఛార్జి జి.అరుణ్ కుమార్, బిజెపి పార్టీ ప్రతినిధి నరసింహవర్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కె.పుల్లారెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నగర ప్రెసిడెంట్ జాన్ విల్సన్, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ ఎల్.వి.ప్రసాద్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ అమలయ్యేలా చికిత్సలు అందించండి



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 30. మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో గుర్తించిన దీర్ఘకాలిక రోగులకు ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా క లెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ వైద్యాధికారులను సూచిం చారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలి కల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సుర క్ష వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వైద్య శిబిరాలకు వచ్చిన పేషెంట్ లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓపికతో పరీక్షించి చికిత్సలు అందిం చాలన్నారు. వైద్య శిబిరంలో నిర్వహించే బీపీ, షుగర్, కఫమ్ తదితర ప రీక్షలను రెండు పర్యాయాలు చేయడాన్ని గమనించిన కలెక్టర్ ఒకేసారి పక డ్బందీగా చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వైద్య శిబిరంలో గు ర్తించిన దీర్ఘకాలిక రోగులకు ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు అందిం చేందుకు రెఫర్ చేయడంతో పాటు సంబంధిత వైద్యాధికారులు ఫాలోప్ చేయాల న్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కగా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డా.వైఎస్సార్ సంపూ ర్ణపోషణ పథ కం కింద అందిస్తున్న పౌష్టికాహారం, టేక్ హోమ్ రేషన్ వివరాలను కలెక్ట ర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగనన్న లేఔట్ కాలనీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేస్తూ పూర్తయిన ప్రతి ఇంటికి వైట్‌వాష్ చేయించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అంతర్గత రోడ్లు, త్రాగునీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ తదితర మౌలిక సదుపాయాలన్నింటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ నెల 5వ తేదీరాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న లేఔట్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో చేపట్టిన ఆర్చీల నిర్మాణంతో పాటు పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి కావాలని హౌసింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నియోజకవర్గ స్పెషల్ అధికారి రఘురాం శర్మ, డిఎంహెచ్వో డాక్టర్ వెంకట రమణ, స్టేట్‌నోడల్ అధికారి రామనాధం తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కమ్యూనిస్టులను విమర్శలు చేస్తే ఊరుకోం సజ్జల

- సిపిఐ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్లో జగన్, సజ్జలను ఘాటుగా విమర్శించిన సిపిఐ నేతలు
- కమ్యూనిస్టులను కొనే శక్తీ, సామర్థ్యాలు ప్రపంచంలోనే ఎవరి తరం కాదు
- ప్రజా సమస్యలపై గళమెత్తే కమ్యూనిస్టుల జోలికి వస్తే పుట్టగతులుండవ్
- కమ్యూనిస్టులపై తప్పుడు ప్రచారాలు చేస్తే నాలుక కోస్తాం : సిపిఐ నేతలు



కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 30, మనం న్యూస్ : కమ్యూనిస్టులపై అసత్య ప్రచారాలు చేసిన సజ్జల మాటలను ఖండిస్తూ నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని రావణ కాష్టంలా చేస్తూ ఇసుక మాఫియా చేస్తూ, సంక్షేమ పథకాలు ఇచ్చినట్టే ఇచ్చి మళ్ళీ ప్రజల నుండి రెండింతలు వసూలు చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తూ, పథకాలను ఆమోదించడానికి కేంద్రానికి మీరెంతకు అమ్ముడుపోయారో చెప్పకుండా కమ్యూనిస్టులను విమర్శలు చేస్తే నీకు నీ జగన్ మోహన్ రెడ్డికి పుట్టగతులు లేకుండా చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామ్ మూర్తి, ప్రసాద్, మోట రాముడు, భాస్కర్, ధనుంజయ్, ఆట్కక జిల్లా కార్యదర్శి సుబ్బారాయుడు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న తదితతులు పాల్గొన్నారు.



# నేటి నుంచి పవన్ వారాహి యాత్ర

గుంటూరు, సెప్టెంబర్ 30 (మనం న్యూస్):రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి, ప్రజల్ని ఓ శక్తిగా మలిచేందుకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేస్తున్నారని జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. కృష్ణా జిల్లాలో అవనిగడ్డలో మొదలయ్యే యాత్ర అక్టోబర్ 1 నుంచి 5 రోజులపాటు షెడ్యూల్ ఖరారు అయిందన్నారు. నాలుగు నియోజకవర్గాలు అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన, కైకలూరు నియోజకవర్గాల్లో జనసేనాని పవన్ కళ్యాణ్ యాత్రలో పాల్గొని వారాహి విజయాత్రను సక్సెస్ చేయాలని నాదెండ్ల కోరారు. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారాహి వాహనంపై నుంచి పవన్ ప్రసంగిస్తారు. మరోవైపు చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ చేయనున్న మోత మోగిద్దాం కార్యక్రమంలో జనసైనికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ వారాహి విజయాత్రకు మద్దతు పలికిన టీడీపీ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలు దగ్గర కొస్తున్నాయి. ఎన్నికల వాతావరణం ఏర్పడుతున్న సమయంలో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో పోటీ చేయనివ్వలేదు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా సైతం వారిపై కేసులు నమోదు చేసి వేధించారని తెలిపారు. వ్యవస్థలను ఉపయోగించుకుని, పోలీసులను ఇబ్బంది పెడుతూ ప్రతిపక్ష పార్టీ నేతలపై కక్ష తీర్చుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబు లాంటి నేతలపై కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడాన్ని గమనిస్తే ఏపీకి పెట్టుబడులు ఎందుకు వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో వేధింపుల పర్వం కొనసాగుతోందని, అభివృద్ధి జాడ కనిపించడం లేదన్నారు నాదెండ్ల మనోహర్. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు గమనించి ప్రజలు టీడీపీ, జనసేనకు మద్దతు తెలిపి వైఎస్సార్ సీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిధులతో పార్టీ కార్యక్రమాలు, సీఎం జగన్ బటన్ నొక్కే కార్యక్రమాలు చేయడంపై విమర్శలు చేశారు. ఆయన తన ఆఫీసు నుంచే బటన్ నొక్కవచ్చని, కానీ జగన్ భారీ బహిరంగ సభలు నిర్వహించి ప్రతిపక్షాలపై విమర్శలు, ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నువ్వే మా నమ్మకం జగన్ అని, వై ఏపీ నీడ్ జగన్, ఏపీకి జగన్ ఎందుకు అవసరమో చెప్పాలని వైసీపీ శ్రేణులు కార్యక్రమాలు చేపట్టాయి. అసలు రాష్ట్రానికి జగన్ అవసరమే లేదని అందరూ చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి జగన్ మోసం చేశాడని నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. టీచర్ల నియామకం, పోలీస్ విభాగంలో కానిస్టేబుల్స్ నియామకం జరిగిందా అని ప్రశ్నించారు. సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పి జగన్ మోసం చేశాడని చెప్పారు. సమయానికి జీతాలు కూడా ఇవ్వడం లేని ప్రభుత్వం జగన్ ఘనత అన్నారు. 8 సార్లు కరెంట్ ఛార్జీలు, బస్సు ఛార్జీలు పెంచినందుకు జగన్ కావాలా రాష్ట్రాన్ని 9 లక్షల 60 వేల కోట్లు అప్పుల్లోకి నెట్టినందుకు రాష్ట్రాన్ని జగన్ పాలించాలా అని నిలదీశారు. రైతులకు గిట్టుబాటు ధర ఎందుకు ఇవ్వలేదు. జగనన్న ఇల్లులు ఎన్ని కట్టించి ఇచ్చారు. నిధుల దుర్వినియోగం జరిగింది. అమరావతి రాజధాని అయితే ప్రయోజనం ఉండేది, కానీ ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. 3 రాజధానులు అని జగన్ సాకులు చెబుతున్నారు. 2021 కల్లా పోలవరం నుంచి నీళ్లు ఇస్తామని జగన్ చెప్పారు. కానీ ఈరోజుకు ప్రాజెక్టు పూర్తి కాలేదు. పోలవరం ఎత్తు సైతం తగ్గించేందుకు ఒప్పుకుని కేంద్రం వద్ద సంతకాలు చేయడం వైసీపీ సర్కార్ వైఫల్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మద్యం ద్వారా సమస్యలు పెరిగాయి. గంజాయి ప్రతి సందులో దొరుకుతుంది, అది కూడా జగన్ పాలనలోనే సాధ్యమైందని చురకలు అంటించారు. వైసీపీ నేతలు ప్రజల ఇంటింటికి వచ్చినప్పుడు మీకు జరిగిన అన్యాయంపై వారిని ప్రశ్నించాలని ప్రజలకు సూచించారు.





# మట్టి బొమ్మలు అనే పుస్తకాల ఆవిష్కరణ

దేవనకొండ సెప్టెంబర్ 30, మనం న్యూస్: రచయితలు మానవతాదృక్పథంతో పుస్తకాలు రాయాలని దానివల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని తెలుగు పండితులుసెక్కూరి భాస్కర్ అన్నా రు. దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్లో జరిగిన సమావేశంలో మట్టి బొమ్మలు, రచయిత మానవతా, అనే పుస్తకాలను ఆవిష్కరణ చేశారుఈ సందర్భంగా తెలుగు పండితులు భాస్కర్ మాట్లాడుతూ సాహిత్యం వలన సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. పిల్లలను అలరించే విధంగా అనేక పాటలను,పద్యాలను చలోక్తులు కూడా వి సిరి పిల్లలను ఆనందపరిచారు ఈ సమావేశంలో రఘునాథ్, ఉచ్చర ప్పలు ఈ పుస్తకాలను ఆవిష్కరణ చేశారు.హార్మోనిస్టు వెంకటేశ్వర్లు తమ పాటలతో అలరించారు.సమావేశంలో వీరు మాట్లాడుతూ కవు లు సమాజంలో జరుగుతున్న సంఘటనలను అన్యాయాలను అక్ర మాలను తదితర అంశాలను తీసుకొని జనాలను చైతన్యం చేయడా నికి ఇలాంటి రచనలను చేస్తుంటారని చెప్పారు. సంఘటనలను ఆధా రంగా అనేక కథలను రాస్తుంటారని అన్నారు. సాహిత్యం అంటేనే స మాజ హితాన్ని కోరేదని అన్నారు.దేశభాషలందు తెలుగు లెస అన్న ట్లు మన భాషను విద్యార్థులు బాగా నేర్చుకోవాలని అన్నారు. మా తృభాషా ద్వారానే విషయం ఆకలింప చేసుకొని అవగాహన పెంచు కుంటారని తెలిపారు. ఈ సమావేశంలో పుస్తకాల రచయిత అయిన సవప్ప ఈరన్నను, సక్కిరి భాస్కర్‌ను, వెంకటేశ్వర్లుదుశ్శాలువలుకప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రం గన్న, తిక్కయ్య, ఉపాధ్యాయులు రంగస్వామి, ప్రకాష్, వసంతకుమా రి, జి. గోపాల్, ప్రకాష్, శ్రావణి, రంగస్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

# వామప్ మ్యాచ్ వర్షార్పణం!



గువాహటి: వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో భారత్-ఇంగ్లండ్ మధ్య గువాహటి వేదికగా జరగాల్సిన వామప్ మ్యాచ్కు వర్షం కారణంగా రద్దయ్యింది. టాస్ అనం తరం ప్రారంభమైన వర్షం విరామం లేకుండా కురుస్తోంది. దాంతో మైదానాన్ని పూర్తిగా కవర్లతో కప్పేసారు. వర్షం విరామం ఇవ్వకపోవడంతో మ్యాచ్ నిర్వహణ సాధ్యం కాదని భావించిన అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మ్యాచ్లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఇక ముందుగా బ్యాటింగ్ చేయడానికి ప్రత్యేకంగా ఎలాంటి కారణం లేదని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. బౌలర్లను ఫ్రెష్ గా ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నానని, మధ్యాహ్నం ఎండలో బౌలింగ్ చేస్తే బౌలర్లు అలసిపోతారని చెప్పాడు. వామప్ మ్యాచ్ కేవలం సంప్రదాయమేనని, గత 7-8 మ్యాచ్లుగా మేం నిలకడగా రాణించామని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఇదే మైదానం వేదికగా బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య జరిగిన వామప్ మ్యాచ్ ఎలాంటి అంతరాయం లేకుండా జరిగింది. కానీ ఈ రోజు వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుండటంతో మ్యాచ్ రద్దయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తిరువనంతపురం వేదికగా అఫ్గానిస్థాన్, సౌతాఫ్రికా మధ్య జరగాల్సిన వామప్ మ్యాచ్ కూడా వర్షం కారణంగా బంతి పడకుండానే రద్దయ్యింది. అక్టోబర్ 3న నెదర్లాండ్స్ జట్టుతో తిరువనంతపురం వేదికగా భారత్ రెండో వామప్ మ్యాచ్ ఆడనుంది. వన్డే ప్రపంచకప్ అక్టోబర్ 5న ప్రారంభం కానుండగా.. తొలి మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజి లాండ్ జట్లు తలపడనున్నాయి.

# భారత్ చేతిలో పాకిస్థాన్ చిత్తు!



హాంగ్జౌ: ఆసియా గేమ్స్ 2023లో భాగంగా పాకిస్థాన్తో జరిగిన హాకీ లీగ్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. పూల్-ఏలో భాగంగా శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత్ 10-2 తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. భారత్ తరఫున హర్మన్‌ప్రీత్ సింగ్ అత్యధికంగా (11, 17, 34, 33వ నిమిషం) నాలుగు గోల్స్ చేయగా.. మన్ దీప్ సింగ్(13, 8వ నిమిషం) రెండో గోల్స్ సాధించాడు. సుమిత్(11, 30వ నిమిషం), వరుణ్ కుమార్(17, 41) రెండేసి గోల్స్ సాధించారు. పాకిస్థాన్ తరఫున రాణా అవా(45వ నిమిషం), ఖాన్(38వ నిమిషం) చెరొక గోల్ నమోదు చేశారు. హాకీ చరిత్రలోనే టీమిండియాకు ఇది అతిపెద్ద విజయం. మ్యాచ్ ఆరంభం నుంచి పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్ హాకీ ప్లేయర్లు.. పాకిస్థాన్ను ఏ దశలో కోలుకోనివ్వలేదు. తొలి క్వార్టర్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ వరుస గోల్స్‌తో భారత్ ఆధిక్యాన్ని డబుల్ చేశాడు. దాంతో ఫస్ట్ క్వార్టర్ను భారత్ 2-0తో ముగించింది. రెండో క్వార్టర్లోనూ అదే జోరు కొనసాగించిన భారత్ మరో రెండో గోల్స్ నమోదు చేసి ఆధిక్యాన్ని 4-0తో నాలు గింతలు పెంచుకుంది. ఆ తర్వాత మన్దీప్ సింగ్, సుమిత్ కూడా సత్తా చాటడంతో భారత్ వరుస గోల్స్తో సత్తా చాటింది. పాకిస్థాన్ ప్లేయర్లు రెండు గోల్స్ చేసినా.. జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఆసియా గేమ్స్లో శనివారం జరిగిన పోటీల్లో భారత్ సత్తా చాటింది. స్క్వాష్ పురుషుల ఈవెంట్ ఫైనల్లో పాకిస్థాన్ను ఓడించిన భారత్ స్వర్ణపతకం సొంతం చేసుకుంది.



# మరోసారి తండ్రి కాబోతున్న కోహ్లీ!

న్యూఢిల్లీ: టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మరోసారి తండ్రి కాబోతున్నట్లు తెలుస్తోంది. అతని సతీమణి, బాలీవుడ్ హీరోయిన్ అనుష్కశర్మ రెండోసారి గర్భం దాల్చినట్లు ప్రచారం జరుగుతోంది. తమ రెండో బిడ్డకు సంబంధించి కోహ్లీ-అనుష్క శర్మ త్వరలోనే అధికారిక ప్రకటన చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవలే అనుష్క శర్మ.. కోహ్లీతో కలిసి ముంబైలోని ఓ గైనకాలజీ క్లినిక్కు వచ్చినట్లు ఓ జాతీయ చానెల్ పేర్కొంది. త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తామని, ఫొటోలు తీయవద్దని సదరు చానెల్ జర్నలిస్టును విరాట్ కోహ్లీ ప్రత్యేకంగా కోరినట్లు తెలుస్తోంది. ప్రెగ్నెన్సీ కారణంగానే అనుష్క శర్మ.. కోహ్లీతో కలిసి క్రికెట్ పర్యటనలకు వెళ్లడం లేదని, మీడియాకు కూడా దూరంగా ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అయితే అనుష్క శర్మ ప్రెగ్నెంట్ అంటూ వార్తలు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలో అనేక సార్లు ఈ రూమర్లు రాగా.. అవన్నీ గాలివార్తలేనని తర్వాత స్పష్టమైంది. ఈ ఏడాది ఆగస్ట్‌లో కూడా ఇలాంటి వార్తలే రాగా.. విరాట్ కోహ్లీతో కలిసి అనుష్క శర్మ ఓ యాడ్ ఫొటో షూట్లో పాల్గొంది. దాంతో అవన్నీ గాలి వార్తలేనని స్పష్టమైంది. ఇక కోహ్లీ-అనుష్క దంపతులకు 2021లో ఓ పాప జన్మించింది. ఆమెకు వామికా అని పేరు పెట్టారు. ఆ చిన్నారి ఫొటోలు బయటకు రాకుండా ప్రైవసీ మెయింటేన్ చేస్తున్నారు. మీడియాకు కూడా తన కూతురు ఫొటోలను ప్రచురించవద్దని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. వన్డే ప్రపంచకప్ కోసం విరాట్ కోహ్లీ సిద్ధమవుతుండగా.. అనుష్క సినిమాలకు దూరంగా ఉంటూ కూతురుతో గడుపుతోంది. వన్డే ప్రపంచకప్లో భాగంగా ఇంగ్లండ్‌తో జరగాల్సిన వామప్ మ్యాచుకు వర్షం అంతరాయం కలిగిస్తోంది. దాంతో ఇంకా మ్యాచ్ ప్రారంభం కాలేదు. అక్టోబర్ 5 నుంచి వన్డే ప్రపంచకప్ ప్రారంభం కానుండగా.. అక్టోబర్ 8న ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ ప్రపంచ కప్ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది.





# రామ్‌చరణ్‌కు జోడీగా హీరోయిన్ కుమార్తె ఫిక్సా..?

'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రామ్‌చరణ్ ఓ సినిమా చేయనున్న విషయం తెలిసిందే. రామ్‌చరణ్ 16వ ప్రాజెక్ట్‌గా ఇది సిద్ధం కానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. బాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు నటి రవీనా టాండన్. ప్రస్తుతం సహాయ నటి పాత్రల్లో నటిస్తున్నారామె. ఇప్పు డు రవీనా కుమార్తె రాషా థడానీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఓ హిందీ ప్రాజెక్టును ఓకే చేసిన రాషా తాజాగా రామ్‌చరణ్ సినిమా కోసం రంగంలోకి దిగిన ట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు ఆమె శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చినట్లు పలు వీడి యోలు చక్కర్లు కొడుతున్నాయి. లుక్ టెస్ట్ కోసమే ఆమె నగరానికి వచ్చారని పలువురు మాట్లాడుకుంటున్నారు. 'ఆమె క్యూట్‌గా ఉంది. హీరోయిన్‌గా ఆమే ఫిక్స్ కావాలి' అని నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. స్పోర్ట్స్ డ్రామాగా... గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఈసినిమా సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. 'గేమ్ ఛేంజర్' పూర్తైన తర్వాత రామ్‌చరణ్ ఈ సినిమా మొదలు పెట్టనున్నారు.

# అప్పుడు మా వద్ద డబ్బుల్లేవు.. నాన్న మద్యానికి బానిసయ్యారు



ఒకానొక సమయంలో తమ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొందని నటి అలియా భట్ తెలిపారు. వరుస సినిమా పరాజయాలతో తన తండ్రి మహేశ్ భట్ డబ్బుల్లేక ఇబ్బందిపడ్డారని.. దాంతో ఆయన మద్యానికి బానిసయ్యారని తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అలియా చెప్పారు. పరిస్థితులు సాఫీగా మారడానికి ఎంతో సమయం పట్టిందన్నారు. ''గతంలో మా నాన్న తెరకెక్కించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఆయన మద్యానికి బానిస అయ్యారు. కొంతకాలానికి ఆయన మద్యాన్ని వదిలేశారు. నా తల్లిదండ్రులిద్దరూ శ్రమించి.. మేము తిరిగి ఈ స్థాయికి వచ్చేలా చేశారు'' అని ఆమె చెప్పారు. అనంతరం తన తల్లి కెరీర్ గురించి మాట్లాడుతూ.. ''ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన సమయంలో అమ్మకు ఇక్కడ ఎవరితోనూ పరిచయాలు లేవు. థియేటర్స్, ఫిల్మ్ స్టూడియోస్, టీవీ స్టూడియోస్.. ఇలా ప్రతి ఆడిషన్‌కు ఆమె వెళ్లేవారు. హిందీ రాకపోవడం ఆమెకు మరో సమస్యగా మారింది. చిన్న ఆఫర్ వచ్చినా కాదనకుండా ఆమె వర్క్ చేసేవారు'' అని తెలిపారు. 'అర్త్', 'డాడీ', 'కబ్జా', 'ఆషికీ', 'సడక్', 'క్రిమినల్' వంటి చిత్రాలకు మహేశ్భట్ దర్శకత్వం వహించారు. ఫిల్మ్ మేకర్‌గా బాలీవుడ్‌లో ఆయనకు మంచి పేరు ఉంది. ఇక, ఆయన కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అలియాభట్.. నేడు స్టార్ హీరోయిన్గా రాణిస్తున్నారు. 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్', 'హై వే', 'కపూర్ అండ్ సన్స్', 'ఉడ్తా పంజాబ్', 'రాజీ', 'గల్లీ బాయ్', 'ఆర్ఆర్ఆర్', 'డార్లింగ్స్' వంటి చిత్రాల్లో ఆమె నటించారు.

మనం సినిమా manamcinema

# సినిమా ప్రమోషన్‌కు అందుకే నయన్ దూరం

నటి నయనతార , ఆమె భర్త విఘ్నేశ్ శివన్ తాజాగా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. '9స్కిన్' పేరుతో స్కిన్ కేర్ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ బ్రాండ్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల నయన్ దంపతులు మలేసియా వెళ్లారు. అక్కడ జరిగిన ప్రెస్‌మీట్‌లో నయన్‌పై విఘ్నేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె ఎన్నో విషయాల్లో తనలో స్ఫూర్తి నింపిందన్నారు. అలాగే, సినిమా ప్రమోషన్స్‌కు నయన్ హాజరు కాకపోవడం గురించీ ఆయన మాట్లాడారు. నయనతార చాలా సందర్భాల్లో తన సొంత చిత్రాలను కూడా ప్రమోట్ చేయడానికి ముందుకు రాలేదు. సినిమాలో మంచి కంటెంట్ ఉంటే అది తప్పకుండా ప్రజల్లోకి వెళ్తుందని ఆమె నమ్ముతుంది. అందుకే ఆమె ప్రమోషన్స్‌కు దూరంగా ఉంటుంది. ప్రకటనల విషయంలో తాను నమ్మితేనే ప్రచారకర్తగా వ్యవహరిస్తుంది. '9 స్కిన్' బ్రాండును మొదలుపెట్టాలని మేం అనుకున్నప్పుడు.. నయన్ ఆ ఉత్పత్తులన్నింటినీ స్వయంగా వాడింది. డిజైన్, బాటిల్, స్టైల్, ప్యాకింగ్ ఇలా ప్రతి విషయాన్నీ ఆమె దగ్గరుండి చేసింది. ఈ బ్రాండ్ విషయంలో ఆమె ఎంతో శ్రమించింది. నా మొదటి చిత్రాన్ని నయనతారతో తెరకెక్కించాను. ఆ సమయంలో ఆమె నాలో స్ఫూర్తి నింపింది. చిన్న విషయంలోనూ ఆమె ఎంతో నిజాయతీ, నిబద్ధతతో పనిచేస్తుంది'' అని విఘ్నేశ్ శివన్ చెప్పారు. విఘ్నేశ్ శివన్ దర్శకత్వం వహించిన 'నేనూ రౌడీనే'లో నయనతార ప్రధాన పాత్ర పోషించారు. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. పెద్దల అంగీకారంతో గతేడాది వివాహం చేసుకున్నారు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.